## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:312 | శనివారం జూన్ 14 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని

## ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ

- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గుర్రైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. పేజి 2లో



- ఒక్కసారిగా వేయి డిగ్రీల ఉష్ణోగ్రత విడుదల
- సహాయక చర్యలకు తీవ్ర విఘాతం
- సహాయక చర్యలు పర్యవేక్షించిన అధికారుల వెల్లడి

## విమాన ప్రమాదంతో అంటుకున్న ఇంధనం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. ప్రమాదానికి కారణమేంటనే దానిపై స్పష్టత రానప్పటికీ.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విమానం కూలిన తర్వాత ఘటనా స్థలంలో 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక చర్యలు అత్యంత క్లిష్టంగా మారినట్లు- పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, మంటలు వ్యాపించడంతో ఎవరినీ కాపాడే పరిస్థితి లేకుండా పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారి ఒకరు స్పందించారు. ప్రమాదం గురించి సమాచారం రాగానే మధ్యాహ్నం 2–2.30 గంటల ప్రాంతంలో మా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతకుముందే హాస్టల్‌లో శిథిలాల కింద చిక్కుకున్న కొంతమందిని స్థానికులు కాపాడారు. మంటలు వ్యాపించడం ఎక్కువైన తర్వాత పరిస్థితి చేదాటిపోయిందని ఆ అధికారి వివరించారు.

పేజి 2లో

## మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి

- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోడీ



2లో

# ఖాతాల్లో 'తల్లికి వందనం' డబ్బులు పడుతున్నాయ్..




- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం నిధులు విద్యార్థుల తల్లులు/సంరక్షకుల ఖాతాల్లో జమ అవుతున్నాయి.
- తెదేపా ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ, "చెప్పిన విధంగా.. ఇచ్చిన మాట ప్రకారం ఖాతాల్లో 'తల్లికి వందనం' డబ్బులు పడుతున్నాయి" అని పేర్కొంది.
- ఇద్దరు పిల్లలున్న ఒక లబ్ధిదారు ఖాతాలో రూ.26,000 జమ అయినట్లు, మరో రూ.4,000 పాఠశాల ఖాతాలో జమ అయినట్లు తెదేపా బ్యాంకు మెసేజ్ స్క్రీన్‌షాట్‌తో సహా వెల్లడించింది.
- ఈ పథకం గురువారం నుంచి అమలు అవుతోంది.

మిగతాది 2లో

# సిఎంను కలిసిన కొత్త మంత్రులు

### అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు

మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.





సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు

## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

2లో..

# సంపాదకీయం

## విద్యాధామాల్లో రెక్కలు తెగుతున్న స్వేచ్ఛ

ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఎఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఎఐ సహాయాన్ని పొందలేమూ? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిఖ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిఖ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిఖ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. 'లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?' కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు 'అశోక'కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిఖ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%-% దేశంలోనే అత్యుత్తమమైనవారు%-% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిఖ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి.

ఉత్సుకత, ప్రశ్నించడం, విశాల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, శ్రద్ధ, సృజనాత్మకతతో కూడిన విచారణ స్ఫూర్తిని పెంపొందించాలి. గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజీలియన్ విద్యావేత్త, తత్వవేత్త %ఖుబశ్రీశీ ఖీతీవఱతీవ% అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: 'తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు.

పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు ఏర్పరచుకోవచ్చు. అయితే విమర్శనాత్మక ఆలోచనను, పౌర చర్య (సివిక్ యాక్షన్)ను వేరుపరచడం వల్ల లిబరల్ ఆర్ట్స్ విద్య పరమ లక్ష్యమే నిష్ఫలమవుతుంది. ప్రత్యామ్నాయ దృక్కోణాలను అన్వేషించే ఈ ప్రాథమిక చర్చ మహమూదాబాద్ కేసులో ప్రశ్నను తప్పించుకోవడానికి ప్రయత్నించకూడదు. ఇంతకూ ఆ ప్రశ్నను బిఖ్‌చందాని పరిగణనలోకి తీసుకోనేలేదు. అధ్యాపకుల లేదా విద్యార్థుల ప్రతి సోషల్ మీడియా పోస్ట్‌కు లేదా వారు రాసిన ఒక పరిశోధనా వ్యాసానికి విశ్వవిద్యాలయం బాధ్యత వహించాలని ఎవరూ అడగడం లేదు. ఇదీ అసలు ప్రశ్న: ఒక విశ్వవిద్యాలయం తన విద్యా కుటుంబంలోని ఒక సభ్యుడు రాజకీయ కారణాలతో వేధింపులకు గురవుతున్నప్పుడు అతడికి బాసటగా ఉండాలా? వివాదం మొదలయీ మొదలవక ముందే అతడిని అతడి కర్మకు వదిలేయాలా? అతడికి న్యాయపరమైన మద్దతు ఇవ్వక పోయినప్పటికీ నైతిక మద్దతు అయినా ఇవ్వకూడదా? కనీసం మౌనంగా ఉండిపోకూడదా? శోచనీయమైన విషయమేమిటంటే సరిగ్గా ఈ విషయంలోనే అశోక వర్సిటీ ప్రతిస్పందన అసంతృప్తికరంగా ఉన్నది. ఆ సంస్థ తాను ప్రవర్తించిన తీరుకు భిన్నంగా వ్యవహరించి వుంటే బాగుండేదనిపిస్తుంది. మహమూదాబాద్ అరెస్ట్‌కు 'అశోక' ప్రథమ ప్రతిస్పందన, ఆ ప్రొఫెసర్ సోషల్ మీడియా పోస్ట్ సైనిక దళాలకు వ్యతిరేకంగా ఉన్నదనే డొంకతిరుగుడు వాదనను సమ్మతించిన విధంగా ఉన్నది. అరెస్ట్ అయిన అనంతరం మీడియా, ప్రభుత్వం మాదిరిగానే విశ్వవిద్యాలయమూ అతడు తప్పు చేసినట్టుగానే భావించినట్టు ఉన్నది. బిఖ్‌చందాని లేఖ మరో విధంగా భావించేందుకు ఆస్కారమివ్వడం లేదు. మహమూదాబాద్ తన రాజకీయ ఎజెండాకు 'అశోక'ను ఉపయోగించుకున్నాడనేది విశ్వవిద్యాలయ నిర్వాహకులు ఆక్షేపిస్తున్నారు. ఇందులో నిజం లేకపోలేదు. ఈ దృష్ట్యా తమ విద్యాకుటుంబంలోని బాధ్యతాయుత వ్యక్తి ఎవరైనా తన రాజకీయ చర్యలతో విశ్వవిద్యాలయానికి ఇబ్బందులు కలిగించకుండా ఉండేలా ఒక నిర్దుష్టమైన విధానాన్ని రూపొందించుకోవాలి. భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన అధ్యాపకులతో వ్యవహరించే విషయంలో 'అశోక' ప్రతిస్పందన ఉదార దృక్పథంతో లేదనే విమర్శలు రావడం మహమూదాబాద్ విషయంలోనే మొదటిసారికాదు.

# ఖాతాల్లో 'తల్లికి వందనం' డబ్బులు పడుతున్నాయ్..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన 'తల్లికి వందనం' నిధులు విద్యార్థుల తల్లులు, సంరక్షకుల ఖాతాలో జమ అవుతున్నాయి. ఈ మేరకు సోషల్ మీడియాలో తెదేపా పోస్ట్ చేసింది. "చెప్పిన విధంగా.. ఇచ్చిన మాట ప్రకారం ఖాతాల్లో 'తల్లికి వందనం' డబ్బులు పడుతున్నాయి" అని ఆ పార్టీ పేర్కొంది. ఇద్దరు పిల్లలు ఉన్న ఓ లబ్ధిదారు ఖాతాలో రూ.26 వేలు పడ్డాయని పేర్కొంటూ బ్యాంకు నుంచి మొబైల్‌కు వచ్చిన మెసేజ్‌ను తెదేపా పోస్ట్ చేసింది. మరో రూ.4 వేలు స్కూల్ ఖాతాలో పడ్డాయని తెలిపింది.

'తల్లికి వందనం' పథకాన్ని గురువారం నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 35,44,459 మంది ఖాతాల్లో నిధులు జమచేస్తున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఒక్కో విద్యార్థికి రూ.15వేల చొప్పున విడుదల చేసింది. ఇందులో రూ.13వేలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు, మిగతా రూ.2వేలను ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కలెక్టర్ల ఖాతాలకు జమచేస్తున్నారు

# సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

మొదటిపేజీ తరువాయి

సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్ నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్యవ పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇప్టపి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

# విమాన ప్రమాదంతో అంటుకున్న ఇంధనం

మొదటిపేజీ తరువాయి

గతంలో మేం ఎన్నో సహాయక చర్యలు చేపట్టాం. కానీ, ఇలాంటి విపత్తును ఇంతకుముందెప్పుడూ చూడలేదు. విమానంలోని ఇంధన ట్యాంక్ పేలిపోవడంతో అగ్నిగోళం ఏర్పడింది. క్షణాల వ్యవధిలోనే అక్కడి ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగింది. దీంతో బయటపడే అవకాశం లేకుండా పోయింది. మేం పీపీఈ కిట్లు- వేసుకొని ఘటనాస్థలానికి చేరుకున్నా.. వేడి తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. పక్షులు, శునకాలు కూడా పారిపోలేనంత స్థాయిలో ఉష్ణోగ్రత ఉంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పలు పక్షులు, శునకాలు కాలిబూడిదయ్యాయి. ఎటుచూసినా శిథిలాలే కన్పించాయి. వాటి కింద తీవ్రంగా కాలిపోయిన ప్రయాణికులను గుర్తించడం సవాల్‌గా మారిందని మరో అధికారి ఆ భయానక దృశ్యాలను గుర్తుచేసుకున్నారు. ఈ ప్రమాదంలో విమానంలోని 241 మందితో పాటు- వైద్యకళాశాల హాస్టల్‌లో ఉన్న 24 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలకు అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించారు. ప్రమాదం ధాటికి చాలా మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కాలిపోయాయి. దీంతో డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్నారు.

# అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని

మొదటిపేజీ తరువాయి

బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.

# మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి

మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు- ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు.

నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.

గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

# అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి




## వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి,
అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు- తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు- సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు- వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ- అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు- డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు- చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# మాజీ మంత్రి కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు



భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మరోసారి నోటీసులు జారీ చేసింది.

హైదరాబాద్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని నోటీసులులో పేర్కొంది. ఫార్ములా- ఈరేసు కేసులో విచారణకు హాజరుకావాలని తెలిపింది. మే 26నే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసులు ఇచ్చింది. విదేశీ పర్యటన షెడ్యూల్ ఉందని.. తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. తాజాగా ఇప్పుడు విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చింది.

ఏసీబీ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఫార్ములా-ఈ కేసులో ఈనెల 16న ఏసీబీ విచారణకు సహకరిస్తానని తెలిపారు. "బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతా. పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నం ఇది. ఓటుకు నోటు కేసులో సీఎంను కూడా ఏసీబీ విచారిస్తోంది.

# ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్.13**
మహబూబాబాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ నేతృత్వంలో శుక్రవారం డోర్నకల్ మండలంలోని సర్వర్, మసూద్ లు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న చికిత్స విదానాన్ని పరిశీలించగా ఎలాంటి అర్హతలు లేకుండా రోగుల కు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, ఆంటీ బయాటికులు, సెలైన్ బాటిల్స్ ఎక్కించే ఐ.వి స్టాండ్ లను మరియు ఇంతకు ముందు వాడిన సెలైన్ బాటిల్స్ గుర్తించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఈ కేంద్రాలపై అనేక ఆరోపణలు రావడం జరిగిందని డోర్నకల్ లో నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు ( ఆర్.ఎం.పి) వారి స్థాయికి మించి వైద్యము చేయుచున్నట్లుగా అనేక ఆరోపణలు




వస్తున్నాయని వారు అందించే వైద్యము వలన అనేక మంది రోగులు వివిధ రకములగా అనారోగ్యం పాలవుతున్నారని, మెడికల్ షాప్ నిర్వహిస్తు దాని వెనుక చికిత్స కేంద్రాలను నిర్వహిస్తున్నారనే సమాచారం వుందని రానున్న కాలము లో మరిన్ని దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరికలు జారీ చేశారు. ప్రథమ చికిత్స నిర్వాహకులు తమ పేరు ముందు "డాక్టర్" అని వ్రాసుకోకూడదని వారు నిర్వహించు చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డ్ లపై "ఫస్ట్ ఎయిడ్ సెంటర్" లేదా "ప్రథమ చికిత్స కేంద్రము" అని మాత్రమే ప్రదర్శించవలెనని అన్నారు. క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హెూం, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతరమైన పేర్లతో సూచిక బోర్డ్ లను ప్రదర్శించరాదని వారు స్వయముగా రోగనిర్ధారణ చేసి మందులు ఇచ్చుట లేదా ఇంజెక్షన్లు చేయుట గాని చేయరాదని వారు స్వయముగా రోగులకు ఎటువంటి వైద్య మందుల చిట్టీని (ప్రిస్క్రిప్షన్ స్లిప్) వాడకూడదని, వారు రోగులకు స్వంత సెలైన్ బాటిల్స్ యెక్కించుట గాని బెడ్స్ నిర్వహణ గాని చేయరాదని వారు రోగులకు ఇన్ పేషంట్ వైద్యం, ల్యాబ్ ల నిర్వహణ (రక్త, మూత్ర పరీక్ష కేంద్రం) చేయరాదని వారు రోగులకు అధిక మోతాదు మందులు వాడడం, రక్త పరీక్షలు చేయడం,అబార్షన్లు చేయుట,కాన్పులు నిర్వహించడం వంటివి చేయరాదని, వారు రోగులను ప్రలోభ పరచి అనవసరమైన వైద్యం కొరకు ఉన్నత కేంద్రములకు సిఫార్స్ చేయుటగాని, బలవంతంగా పంపించుటగాని చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ లు అనిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ కోసం వన్డే వన్ వార్డ్ కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 13**
కూకట్పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ గారి ఆదేశాల శుక్రవారం రోజున కూకట్పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజస్టు కె. వెంకటేశ్వర్లు మరియు ఏఈ తేజశ్రీ మరియు సూపర్వైజర్లు డి. నరసింహులు, సిహెచ్. నరేష్ స్వామి, వన్డే వన్ డివిజన్" కార్యక్రమంలో భాగంగా సర్కిల్ కూకట్పల్లిలో ఉన్నటువంటి మూడు ఎంటమాలాజీ ఏ ఎల్ ఓ యూనిట్ల సిబ్బందితో" కలిసి శుక్రవారం నాడు కూకట్పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ ఇంటింటికి వెళ్లి దోమల నివారణ కోసం పనిచేసే ఏ ఎల్ ఓ టీమ్స్ బృందాలను తనిఖీ చేయడం జరిగినది



జలవాయు విహార కాలనీ లోని దోమలు ఎక్కడ పెరుగుతాయి దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల గురించి ఇంటి యజమానులకు వివరించడం జరిగినది అదేవిధంగా ఈరోజు హైదర్ నగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలోని ప్రతి ఇంటింటికి యాంటీ లార్వా ఆపరేషన్ చర్యలు చేపట్టడం జరుగుతున్నది ప్రతి ఒక్కరు కూడా మన ఇంటి పరిసరాలలో మన ఇంటి లోపట గాని మన ఇంటి బయట గాని ఎక్కువ రోజులు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి వారానికి ఒకసారి తనిఖీ చేసుకోవాలి నీటి నిల్వలు ఉన్న పాత్రలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచవలెను వారం రోజుల కంటే ఎక్కువ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టే ఆస్కారము ఉన్నది కాబట్టి వారానికి ఒకసారి తనిఖీ చేసుకొని మరల నీటిని నింపుకోవాలని తెలియజేశారు దోమ కాటు ద్వారా మనకి డెంగ్యూ ఫీవర్,మలేరియా, చికెన్ గునియా, బోధకాలు, మెదడు వ్యాపు, మొదలగు వ్యాధులు వస్తాయి కాబట్టి మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియజేశారు ప్రతి ఒక్కరూ మన కాలనీలకు వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో జలవాయు విహార్ కాలనీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# 116, 119 సర్వే నెంబర్ల ప్రభుత్వ భూమిలో 70 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటున్న రైతులకు వెంటనే పట్టాలివ్వాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన్మదిన సముద్రం న్యూస్ జూన్ 13**
మహబూబాబాద్ జిల్లా దశాబ్దాలుగా మద్దివంచ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఇప్పటికైనా సాగులో వున్న రైతులకు పట్టా హక్కులు కల్పించాలి మహబూబాబాద్ కలెక్టరేట్ ముందు రైతుల ధర్నా.... గార్ల మండలం మద్ది వంచ రెవెన్యూ పరిధిలో 116, 119 సర్వే నెంబర్లలో 900 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని 70 సంవత్సరాల పైగా గిరిజన, గిరిజనేతర పేద రైతులు అందులో సేద్యం చేసుకొని జీవిస్తున్నారని, అట్టి భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. మద్దివంచ రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులు తాము దశాబ్దాలుగా సాగు చేసుకొంటున్న భూములకు పట్టాలివ్వాలని కోరుతూ ఈరోజు మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈధర్నా నుద్దేశించి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ మద్దివంచలో సగానికి పైగా



ప్రభుత్వ భూములే ఉన్నాయని, అనాదిగా పేద రైతులు ఆ భూములను సాగు చేసుకుంటున్నప్పటికీ ఇప్పటివరకు వారికి పట్టాలివ్వలేదని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వాధికారుల వైపు నుండి జరిగిన వైఫల్యమేనని అన్నారు. 116, 119 సర్వే నెంబర్ల లోని భూములను సాగు చేసుకుంటున్న రైతులకు ఎలాంటి రుణ సౌకర్యాలు కానీ, రైతుబంధు, రైతు భరోసా లాంటి ప్రభుత్వ పథకాలు గాని అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాన్యువల్ పహణీల ద్వారా రైతులు బ్యాంకుల నుండి పంట రుణాలు తీసుకున్నారని ఇప్పుడు డిజిటలైజేషన్ అయిన తర్వాత పహణీ నకళ్ళు రాకపోవడంతో వారికి రుణమాఫీ కూడా జరగడం లేదని ఆయన అన్నారు.ప్రస్తుత రెవెన్యూ సదస్సులలో ఈభూముల పట్టాల కోసం రైతులు పెట్టుకొంటున్న అప్లికేషన్లను కూడా అధికారులు తీసుకోవటం లేదని అన్నారు.116,119 సర్వే నెంబర్లలో సాగులో వున్న గిరిజన, గిరిజనేతర పేద రైతులందరికీ పట్టాలివ్వాలని ఐలయ్య డిమాండ్ చేశారు.ప్రభుత్వాధికారులు స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ప్రతినిధి బృందం కలెక్టర్ కు విజ్ఞాపన పత్రం సమర్పించారు.ఈకార్యక్రమంలో పార్టీ గార్ల మండల కార్యదర్శి గుగులోత్ సక్రు,ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి శివ్వారపు శ్రీధర్,పీడియస్యూ జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, మద్దివంచ మాజీ సర్పంచ్ కుసిని బాబూరావు, పార్టీ డివిజన్ నాయకులు గౌని భద్రయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు ముండ్ల రంగారావు,గౌని మల్లేశ్,పెసా కమిటీ చైర్మన్ దారావత్ భావ్ సింగ్,రైతులు నల్లబెల్లి అప్పయ్య,గౌడి మంగయ్య, బాడిశ వెంకటేశ్వర్లు, మహ్మద్ అబ్రార్,పకీర్ మహ్మద్, చిటాకుల రాములు,బాడిశ జయమ్మ,నల్లబెల్లి చంద్రయ్య, దారవత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ స్థలాలు అమ్మిన నిధుల్లో కూకట్పల్లి నియోజకవర్గ అభివృద్ధికి కొంతైనా కేటాయించండి.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 14**
కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ లోని స్థలాలు అమ్మడం ద్వారా 142 కోట్ల రూపాయలు వచ్చాయని ఈ నిధుల్లో కనీసం కొంతైనా కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధికి కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.. ఏనాడు కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగానే ముందుకు వెళ్లాం కానీ ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోలేదని గుర్తు చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన ప్రజలు గమనిస్తున్నారని అన్నారు .ఏదైనా ఖాళీ స్థలం ఉంటే ప్రజలకు ఉపయోగపడే పార్కులు కానీ కమ్యూనిటీ హాల్స్ లేదా



స్మశానవాటికలు.. బడులు ,గుడులు, చర్చ్,మసీదు ,క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దేవారమని కానీ నేడు ప్రజల గురించి ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ధ్వజమెత్తారు, అందువలనే ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోవడం తప్ప ప్రజల గురించి ఆలోచన లేకపోవడాన్ని విచారం వ్యక్తం చేశారు, కనీసం హౌసింగ్ బోర్డ్ ద్వారా వచ్చిన ఈ 142 కోట్ల రూపాయల్లో కొంతైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా నియోజకవర్గానికి కేటాయించాలని కోరారు, ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా హైద్రాబాద్ లోఈ విధంగానే స్థలాలు అమ్ముకోవడం సొమ్ము చేసుకోవడం తప్ప మంచి చేయాలని ఆలోచన ఉండదని, ఆనాడు కాంగ్రెస్ మంత్రి కూడా ఈ విధంగానే హౌసింగ్ బోర్డ్స్ స్థలాలమ్మి 3000 కోట్ల రూపాయలు సొమ్ము సేకరించారని బి ఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ స్థలాలన్నీ కాపాడుకుంటూ వచ్చామని మళ్లీ తిరిగి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మడం మొదలు పెట్టారని తెలిపారు...

# యు జి డి నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధ జూన్ 14**
కూకట్పల్లి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ పరిధిలోని నాగమ్మ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.



కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాసాని శంకర్, దాతి రమేష్, వెంకట్రావు, కటికరవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 13**




మహబూబాబాద్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం మరియు ఎయిర్ ఇండియా వారు మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, ముఖ్య సలహాదారులు మైసా శ్రీనివాస్, పెద్ది వెంకన్న, హట్యా నాయక్, పొక్కుల సదానందం, బుర్ర ప్రభాకర్, మేడ వెంకట్, జిలకర శ్రీహరి, ఓలం విద్యాసాగర్, కొడం శ్రీనివాస్, నరసింహారావు, జరుపుల వీరన్న, హేమంత్ రెడ్డి, బద్రు, శ్రీనివాస్ రెడ్డి, సంద వెంకన్న, పొక్కుల , పరమాత్మ చారి, నేతుల వెంకన్న, దేవ్ సింగ్, వెంకటేశ్వర్లు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# అసంక్రమణ వ్యాధులపై జిల్లా వైద్యాధికారి సమీక్ష

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్.13**





మహబూబాబాద్, జిల్లా ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అసంక్రమణ వ్యాధులపై పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్ లతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరములు పైబడిన ప్రజలందరికీ రక్తపోటు, డయాబెటిక్ వ్యాధుల స్క్రీనింగ్ చేసి ఎవరైనా నిర్ధారించబడితే వారికి ప్రతి క్రమం తప్పకుండా మందులను వాడివ్వాలని పేర్కొంటూ, టెలి మానస్ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా కౌన్సిలింగ్ చికిత్సలను అందించాలని తెలిపారు. అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆబా కార్డులను విరివిగా జనరేట్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు జిల్లా ఉపమాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, ఎన్ హెచ్ ఎం డి డి ఎం సౌమిత్, సూపర్వైజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాకల శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించిన పాఠశాల యజ మాన్యం

- **సొంత నిధులతో డిజిటల్ క్లాస్ రూమ్ లో స్మార్ట్ టీవీ ప్రారంభించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులుర్యాకల శ్రీనివాస్**




**జన సముద్రం న్యూస్ ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్ఎస్కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి సొంత నిధులతో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్ కి సంబంధించిన స్మార్ట్ టీవీలను ప్రారంభించారు. ముందుగా ముఖ్య అతిథులుగా హాజరైన వారికి ఆయన ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానించి పూల బొక్కెను అందజేశారు. కార్యక్రమానికి ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీసీఈఓ %చీ%. శోభారాణి, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాల అయినప్పటికీ ప్రవేట్ పాఠశాలకు ధీటుగా స్మార్ట్ టీవీలతో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుత కాలంలో తల్లితండ్రులు డబ్బులు లేకపోయిన గవర్నమెంట్ స్కూల్ పై వున్నా అపోహలతో పిల్లలను ప్రైవేట్ స్కూల్ లో చేర్పిస్తున్నారని ఇకనైనా తల్లితండ్రులు అపోహలు మానుకొని పిల్లలను గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించి చదువు చెప్పించాలన్నారు. ప్రస్తుత కాలంలో డిగ్రీ పాసైనా వారిని ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులుగా తీసుకుంటున్నారని కానీ గవర్నమెంట్ స్కూల్ లో టీచర్ ఉద్యోగం కోసం ఉండాల్సిన విద్యార్హత పూర్తైన తరువాతే గవర్నమెంట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేరుతారన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కానీ పాఠశాలకు ఏ విధమైన సహాయం కోరిన వారు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగస్వాములైన ర్యాకల శ్రీనివాస్ను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని ప్రతీ మండలానికి ఒకరు దాతలు ఇలా ముందుకు రావాలని శ్రీనివాసును కొనియాడుతూ వారు చేసే సేవ కార్యక్రమాలను అభినందిస్తూ వారిని సన్మానించారు జిల్లా జడ్పీసీఈఓ %చీ%. శోభారాణి. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ ఎంపీ యూపీఎస్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, డీఈవో సత్యనారాయణ, ఎంపీడీఓ. సిహెచ్ శ్రీనివాస్, భువనగిరి మండల ఎంఈఓ %ూ%. నాగవర్ధన్ రెడ్డి మరియు , ఎంపీఓ %వీ%. దినకర్, తాజ్ పూర్ గ్రామ పంచాయతీ సెక్రటరి %%. వెంకటేష్, ఏపిపిసి చైర్మన్ ఓరుగంటి రమ్య, తాజ్ పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిద్రండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇటీవలే ప్రమాదం లో మరణించిన ఆర్థిక సాయం చేసిన సాదునేని ఉపేందర్

**యాదాద్రి భువనగిరి జిల్లా జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**



భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామానికి చెందిన ఒంగేటి సురేందర్ రెడ్డి గారి కుటుంబ సభ్యులకు ఈరోజు సాదినేని లక్ష్మీనారాయణ (పోలీస్ పటేల్) గారి జ్ఞాపకార్థంగా సాధినేని ఉపేందర్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం 5000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ క యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గు మణికంఠ గౌడ్ గ్రామ వార్డు మాజీ సభ్యులు తోటకూర వెంకటేష్ యాదవ్ మండల నాయకులు గజ్జి నరేష్ యాదవ ఎర్రబోయిన జ్ఞానేశ్వర్ యాదవ. వంగేటి అంజిరెడ్డి గ్రామ శాఖ రంగా బాలకృష్ణ గౌడ్, గజ్జి నాగరాజు యాదవ్ కార్యకర్తలు శ్రీరామ్ ,రాజు , మహేష్, వెంకటేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

- పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.14) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మండల కేంద్రం డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయోధికుల హక్కుల పరిరక్షణ కొరకై నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమం ఉద్దేశించి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగంలో వయోధికుల హక్కుల చట్టం రూపొందించబడినదని,వృద్ధులు పోషించుకోలేని స్థితిలో ఉన్నవారికి వారి పిల్లలు భరణం చెల్లించాలని, వృద్దుల ఆస్తి పై వారికి సంపూర్ణ



అధికారం ఉన్నదని, వృద్దులకు గౌరవప్రదమైన జీవితం ప్రసాదించేందుకు ప్రభుత్వాలు పూనుకోవాలని, దేశానికి వెలుగు నిచ్చిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ.10,000 చెల్లించాలని,వృద్దులకు ఆర్.టి.సి బస్సులో 50%రాయితీ కల్పించాలని, కరోన సమయంలో రద్దు కాబడిన రైల్వే ప్రయాణంలో వృద్దులకు రాయితీలు పునరుద్దించాలని, బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులందు వృద్దులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని, వృద్దులకు రేషన్ కార్డు ద్వారా ఇంటిటింటికి మొబైల్ వ్యాన్ ద్వారా చిరు ధాన్యాలు ఉచితంగా పంపిణీ చేయాలని, సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు అపరిమిత వైద్య సేవలు అందించాలని, అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డ్,బెడ్స్ ఏర్పాటు చేయాలని, వయోధికులకు కంటి అద్దాలు,చేతి కర్రలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కొర్రెముల శాఖ అధ్యక్షులు,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, మరియు కొట్టే మల్లయ్య, చుక్కల నర్సయ్య, ఎం.రాజనర్సు, టి.శ్రీనివాస్, జి.వి.రాజి రెడ్డి, టి.రాజ్ కుమార్, బి.మునిందర్ రెడ్డి,మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ చెరువును అభివృద్ధి పనులను పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిది జూన్ 14**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని గత నాలుగు రోజుల నుంచి ప్రతి డివిజన్లోని అభివృద్ధి కార్యక్రమాలపై పరిశీలన చేస్తున్నారు.. ఈ నేపథ్యంలో శు క్రవారం మూసపేట్ డివిజన్ లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పై పరిశీలన కొరకు ముందుగా మైసమ్మ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి చెరువు వద్ద నాల నిర్మాణం చేసేటప్పుడు రిటర్నింగ్ వాల్ ఎత్తు పెంచి దానిమీద బ్రిడ్జి నిర్మాణం చేయాలని అలాగే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.. అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రం అందించారు.. ముఖ్యంగా కబీర్ నగర్ నాల కు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేసి



దానిపై స్లాబ్ నిర్మించాలని అధికారులకు సూచించారు. బాలాజీ స్వర్ణపురి కాలనీలో పక్క కాలనీ వాళ్లు డ్రైనేజ్ ఆపడం వల్ల ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి దృష్టికి తీసుకురాగా.. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. నీటి ప్రెజర్ సరిగ్గా రావడంలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారికి తెలపగ.. కూకట్పల్లి నియోజకవర్గంలోని ఎట్టి పరిస్థితుల్లో నీటి సమస్య రాకూడదని లక్షల గ్యాలన్లతో ఎక్కడికక్కడ నీటి ట్యాంకులు నిర్మించుకున్నామని అయినా కూడా నీటి ఇబ్బంది తలెత్తడాన్ని సహించేది లేదని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి ప్రెజర్ పెంచాలని అధికారులకు తెలిపారు.. ముఖ్యంగా వీధిలైట్లు సమస్యను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా ఈ సమస్య అతి త్వరలోనే పరిష్కరిస్తామని నియోజకవర్గమంతా కూడా వీధిలైట్లు సమస్య ఉందని ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలిపారు... అలాగే ప్రజల అందించిన సమస్యలను అక్కడ అధికారులకు ఇచ్చి వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని తిరిగి మళ్ళీ సమీక్ష సమావేశంలో ఈ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్.. అన్ని విభాగాల అధికారులు డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లను ఇప్పటినుండే ప్రారంభించాలి. 100 కోట్ల రూపాయలు విడుదల చేయండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల విజ్ఞప్తి.

- భద్రాచలంలో రానున్న పుష్కరాలకు ఒక కోటి మందికి పైగా పుష్కర స్నానాలు చేస్తారు.
- నాలుగు 4 పుష్కరాలు చూసిన అనుభవాన్ని నెమర వేసుకుంటున్న పురోహితులు .

**జన సముద్రంన్యూస్ జూన్13 బ్యూరోచీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

గోదావరి పుష్కరాలు దివ్య క్షేత్రం భద్రాచలంలో అత్యంత వేడుకగా జరుగుతాయి. పుష్కరాలు జరిగే 12 రోజులు ప్రతినిత్యం లక్షలాదిమంది పుష్కర స్నానాలు ఆచరిస్తారు. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ ఉత్సవాలను ఉత్తర భారతంలో కుంభమేళాగా అభివర్ణిస్తూ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం, ఆ ప్రాంత రాష్ట్ర ప్రభుత్వం కుంభమేళాకు భారీగా నిధులు కేటాయించి ఘనంగా నిర్వహిస్తారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రవహిస్తున్న గోదావరి, కృష్ణవేణి, తుంగభద్ర, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి నదికి పుష్కరాలు జరుగుతాయి. 2015 లో జరిగిన గోదావరి పుష్కరాలకు దివ్య క్షేత్రం భద్రాద్రిలో సుమారు 80 లక్షల మందికి పైగా ప్రజలు పెద్ద ఎత్తున పుష్కర స్నానాలు ఆచరించి పుష్కర విధులు నిర్వహించుకున్నారు. 2027 సంవత్సరంలో జూలై 23 వ తేదీ నుండి ప్రారంభం కానున్న గోదావరి నది పుష్కరాలు 12 రోజులపాటు ఇసుక వేస్తే రాలనంత మందిజనం భద్రాచలం గోదావరి నదిలో పుష్కర స్నానాలు చేస్తారు. ఆగస్టు 3 వరకు జరిగే గోదావరి పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లకు ప్రధానంగా భద్రాచలం మరియు పాల్వంచ(పినపాక) రెవెన్యూ డివిజన్లో ఉన్న గోదావరి స్నాన ఘట్టాల అభివృద్ధి, ఇతర సదుపాయాల కొరకు100 వ%శీ%ద కోట్ల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈవిషయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఉపముఖ్యమంత్రి వర్యులు, ఇతర ఇద్దరు మంత్రులు, ఏడుగురు శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని భద్రాచలంలో పుష్కరాలు ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ జిల్లాల ప్రజలు కోరుతున్నారు. శ్రీసీతారాములు సరిగంగ స్నానాలు ఆచరించి, తమతండ్రి దశరధునికి పిత్రు కార్యం నిర్వహించిన దండకారణ్య ప్రాంతంలో ఉన్న భద్రాచలం దివ్య క్షేత్రం పితృముక్తి క్షేత్ర0 గా అభివర్ణించబడి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ ఆదిశంకరాచార్య స్వామి వారు, రామాలయం నిర్మాత భక్త రామదాసు ఇత్యాదులు దివ్యభద్రాద్రి లో ప్రవహిస్తున్న పుణ్య గోదావరినది తీరంలో స్నానమాచరించారు. దక్షిణ అయోధ్యగా పే రొ0దిన భద్రాచలం దివ్య క్షేత్రానికి గోదావరి పుష్కరాలకు కోట్లాదిమంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని 1979, 1991, 2003, 2015 సంవత్సరాలలో జరిగిన గోదావరి పుష్కరాలలో పుష్కర విధులు నిర్వహించిన భద్రాద్రి శ్రీ గౌతమి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ ఇతర పురోహితులు గోదావరిపుష్కర మహత్యం, భద్రాద్రి వైభవం గురించి వివరించారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుండి పుష్కరాలకు భద్రాచలం వచ్చే ప్రజల కోసం భద్రాచలానికి ప్రత్యేక రైళ్లు నడిపించాలని పురోహిత సంఘం అధ్యక్షులు, గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రామా వజ్జల. రవికుమార్ శర్మ కేంద్ర ప్రభుత్వానికి, తెలంగాణ నుండి కేంద్ర మంత్రులుగా బాధ్యత వహిస్తున్న కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఆంధ్ర తో పాటు చత్తీస్గడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ మొదలగు రాష్ట్రాల నుండి పుష్కర స్నానాలు, పుష్కర విధులు నిర్వహించుకోవడానికి ఒక కోటిమందికి పైగా ప్రజలు భద్రాద్రి కి వస్తారని పుష్కర పనులు సత్వరం ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

# భూభారతి చట్టం ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**జన సముద్రం న్యూస్ జూన్ 13 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్.ద్రాచలం**

భద్రాచలం అసెంబ్లీ లోని,దుమ్ముగూడెం మండలం, పెద్ద నల్లబల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం - 2025 సంబంధించిన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండల అధికారులు,



నాయకుల సమన్వయంతో ప్రజలకు అవగాహన చేస్తూ ప్రజల వద్ద నుండి ఎమ్మెల్యే ఆధ్వర్యంలోధరఖాస్తు లుస్వీక రించారని ప్రోగ్రామ్ ఇంచార్జ్ ఎండి నవాబ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజల తోపాటు మండల అధికారులు, నాయకులు, ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రేపే తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు..!

**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ 13 2025:**



తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ 2025 ఫలితాలు జూన్ 13వ తేదీ రేపు విడుదల కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మే 22 నుంచి 29 వరకు జరిగిన ఈ పరీక్షల ఫలితాలను https://results.cgg.gov.in ద్వారా తెలుసుకోవచ్చు. మార్కుల మెమో డౌన్‌లోడ్ చేసి భద్రపర్చుకోవచ్చు. తెలంగాణ ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ, బెటర్‌మెంట్ పరీక్షలు మే 22 నుంచి 29 వరకు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.12 లక్షల మంది పరీక్షలకు హాజరయ్యారు. మే 30 నుంచి ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ ప్రారంభించగా ఇటీవలే ఆ ప్రక్రియ పూర్తయింది. సప్లిమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులు తమ ఫలితాలను https://results.cgg.gov.in ద్వారా చెక్ చేసుకోవచ్చు. మార్కుల మెమో డౌన్‌లోడ్ చేసి సేవ్ చేసుకోవచ్చు. ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల కోసం ముందుగా https://results.cgg.gov.in ఓపెన్ చేయాలి. ఇప్పుడు హోం పేజీలో కన్పించే టీఎస్ ఇంటర్ రిజల్ట్స్ 2025 క్లిక్ చేయాలి. మీ హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేసి సబ్‌మిట్ చేస్తే చాలు మీ ఫలితాలు ప్రత్యక్షమౌతాయి. ప్రింట్ అవుట్ తీసుకుని భద్రపర్చుకోవచ్చు. వాస్తవానికి తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలపై అధికారికంగా తేదీ ప్రకటించలేదు. కానీ జూన్ 13 లేదా 14 విడుదల కావచ్చని గతంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు తెలిపారు. అయితే ఇప్పుడు వాల్యుయేషన్ ప్రక్రియ పూర్తవడంతో రేపు జూన్ 13న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు...

- ఎమ్మెల్యే డా మురళి నాయక్
- మహబూబాబాద్ నియోజక వర్గానికి 150 కోట్ల రూపాయల నిధులు మంజూరూ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ 13**

మహబూబాబాద్ నియోజక వర్గం లో నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ మరియు ,మహబూబాబాద్ మున్సిపాలిటీలకు అభివృద్ధికి కొన్ని నిధులు కావాలని ముఖ్యమంత్రి ని ,మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి నీ మన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ అడిగగా వెంటనే కేసముద్రం మున్సిపాలిటీకి 100 కోట్ల రూపాయలు,మహబూబాబాద్ మున్సిపాలిటీకి 50 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మన ప్రియతమా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి శాలువా కప్పి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మహబూబాబాద్ శాసన సభ్యులు డా"భూక్యా మురళి నాయక్ అంతేకాకుండా మహబూబాబాద్ చుట్టు ఔటర్ రింగ్ రోడ్డు కి కూడా ఎమ్మెల్యే అడగగా దానికి ముఖ్యమంత్రి మరియు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి దానిని కూడా అతిత్వరలో అనుమతులు ఇస్తానని తెలియజేశారు...

# శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ 13**



పటేల్ నగర్ ప్రభుత్వ పాఠశాల హెడ్ మాస్టర్ అజయ్ మరియు పటేల్ నగర్ సంస్కేమ సంఘం ప్రతినిధుల పిలుపు మేరకు పాఠశాల భవనం ను సందర్శించడం జరిగింది. వాళ్ళు ఎదురుకుంటున్న కనీస సౌకర్యాలు బాత్ రూమ్ లు,పవర్ బోర్,వంటశాల,ఫ్లోరింగ్ ల సమస్యలపైన చర్చించడం జరిగింది. ఈ పాఠశాల లో 100 మంది విద్యార్థులు ఉండగా వారికి కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ సమస్యల పై ఎం ల్ ఏ గారితో మాట్లాడగా అతి త్వరలో వారు చెప్పిన విషయాలు మంజూరు చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ అజయ్ టీచర్ వసంత అంగన్వాడీ టీచర్ లు సంతోష,సునీత,కళ్యాణి,మౌనిక. అలాగే ఆశ వర్కర్లు జయశ్రీ,హేమ లత, పటేల్ నగర్ సంస్కేమ సంఘం అధ్యక్షులు రాములు,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మణ్ రావు,శ్రీధర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు,శ్రీకాంత్ పాల్గోడం జరిగింది..

# అలుగు ఈదమ్మ దేవాలయం ను దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 14**

కూకట్పల్లి ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తో కలసి మైసమ్మ చెరువు పరిశీలన చేసి పక్కనే ఉన్న అలుగు ఈదమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు అధికారులకి చెరువు అభివృధి చేసి పర్యాటక ప్రాంతంగా చేయాలని, పక్కనే ఉన్న అలుగు ఇదమ్మ ఆలయం చాలా ప్రశస్తమైనది అని మూసాపేట చుట్టుపక్కల ఉండే ప్రాంతా ప్రజలు కొలిచే కొంగుబంగారం అని ఆలయానికి అభివృద్ధి లో భాగంగా రహదారి నిర్మాణం చేసి పక్కనే ఉన్న స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం కూడా చేస్తే ప్రజలకి చాలా ఉపయోగపడుతుంది అని చెప్పారు..

# పారిశుద్ధ కార్మికులకు ఎస్ హెచ్ జి మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం.

**( జనసముద్రం న్యూస్. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**






కోరుట్ల పట్టణంలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు మరియు ఎస్ హెచ్ జి మహిళలకు కోరుట్ల మున్సిపాలిటీలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. హెల్త్ క్యాంపు నిర్వహించిన గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ కి డి ఎం అండ్ హెచ్ఎం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్. అంతేకాకుండా పారిశుద్ధ విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరడం జరిగింది. పట్టణ పారిశుద్ధ్యంలో పారిశుద్ధ కార్మికులు చేసే సేవలు మరువరానివి. వీరు పారిశుధ్య విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. కావున ప్రతి ఒక్కరూ వారి సేవలను గుర్తించి వారిని గౌరవించాలి అని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,అశోక్,మున్సిపల్ సిబ్బంది, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# స్కూల్ ఫీజుకు వాసుపల్లి రూ.5000 చేయూత..

- కృతజ్ఞతలు తెలిపిన ఎక్స్ వాలంటరీ నూరజాన్
- తల్లికి వందనం కి చంద్రబాబు పంగనామాలు!
- కూటమీ కూతలు... పథకాల్లో కోతలు
- ఇదేనా 40 ఏళ్ల అనుభవ పథకాలు! చంద్రబాబు...
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఫైర్!

**జనసముద్రం న్యూస్, పాత పోస్టాఫీసు, విశాఖపట్నం, 13జూన్**
బడికి వెళ్లే పిల్లలందరికీ 15,000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన నలబై ఏళ్ల ఇండస్ట్రీ చంద్రబాబు తల్లికి వందనం కి పంగనామా పెట్టాడని మాజీ ఎమ్మెల్యే దక్షిణ వైఎస్ఆర్సిపి



సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ ఎద్దేవా చేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో వాలంటరీ ఉద్యోగం చేసిన మౌలాలి పంజా నూరజాన్ పిల్లల ఫీజుకు వాసుపల్లి గణేష్ కుమార్ తన సొంత నిధులతో రూ. 5000ల నగదు అందజేసి చేయూతనందించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఉన్న వాలంటరీ ఉద్యోగాలు పీకేసి యువతను రోడ్డున పడేసారన్నారు. పైగా వారి పిల్లలకు నాడు జగనన్న ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్న ఉద్దేశంతో ఆనాడు అమ్మఒడి అందిస్తే దాని పేరును తల్లికి వందనంగా మార్చి పేద వర్గానికి ఆశలు వల వేసి చంద్రబాబు తన దుర్బుద్ధిని మరొకసారి చాటుకున్నాడని మండిపడ్డారు. బడికి వెళ్లే పిల్లలకు నేడు అమ్మఒడి కుంటి సాకులతో నిలిపివేసి వేలాది మంది తల్లులు ఉసురు పోసుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు లేక కనీసం పథకాలు కూడా అందక ఎంతోమంది పేదలు కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. తన వద్దకు వచ్చే పేదలు మళ్లీ జగనన్న అధికారంలో ఉంటేనే తమ బతుకులు బాగుపడతాయని కూటమి వచ్చిన ఆరు నెలలకే ప్రజలు విసుగెత్తి చెబుతున్న మాట అని వాసుపల్లి అన్నారు. నీకు 15000 నీకు 15000 అంటూ మభ్యపెట్టి ఇప్పుడు 13000 ఇచ్చి కూడా కరెంట్ బిల్లులు 300 యూనిట్లు దాటాయని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్న పేద కుటుంబాలకు కూడా కుంటు సాకులతో తల్లికి వందనంకు చందనం రాసేసాడని చంద్రబాబుపై వాసుపల్లి గణేష్ కుమార్ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో సౌత్ బూత్ కమిటీ ప్రెసిడెంట్ 39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, సత్య, వెంకటి తదితరులు పాల్గున్నారు

# ఒంటిమిట్టలో పండుగలా అభివృద్ధి ప్రారంభోత్సవాలు,,,

- అభివృద్దే ప్రధాన ఎజెండా,,,
- ప్రజల కు కార్యకర్తలు,కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది,,,
- 5 కోట్లతో ఒంటిమిట్ట మండలం లో రహదారులకు మోక్షం,,,
- ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్ళు,,,
- చమర్తి ఆధ్వర్యం లో పరుగులు పెడుతున్న అభివృద్ధి,,,
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు, తెలుగు తమ్ముళ్లు.

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూన్ 14**
రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యం లో పండుగలా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి,శుక్రవారం ఒంటిమిట్ట మండలం లో 5 కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణ పనులను చమర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి కి టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చమర్తి ఒంటిమిట్ట పెన్న పేరూరు, గంగ పేరూరు,తప్పేటవారిపల్లి,ధవంతరంపల్లి గొల్లపల్లె, ఒంటిమిట్ట మండలానికి సుమారు ఐదు కోట్లతో సిమెంట్ రహదారులకు భూమి పూజ చేయడం జరిగినది.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల అభివృద్ధి తన బాధ్యత అని,ఇక్కడి ప్రజల సమస్యలను కార్యకర్తలు గుర్తిస్తే కార్యకర్తల ప్రతి



పనిని చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన తెలియజేశారు.ప్రతి గ్రామము అభివృద్ధి దిశగా నడిపే బాధ్యత తనదని,అలాగే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ఈ నెల 15 వ తేదీ నుండి కార్యకర్త కష్టాలలో పాలుపంచుకునేందుకు ప్రతి కార్యకర్తకు వ్యక్తిగత సమస్యలను తీరుస్తూ అండగా ఉంటానని ఆయన తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంతో పాటు ప్రతి కార్యకర్తను అభివృద్ధి దిశగా నడిపించడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు.ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా పాలన సాగుతుందని, మరి ప్రభుత్వానికి పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలను కూడా ఎటువంటి అసంతృప్తి లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని, అందుకే ప్రతి ఒకరికి మంచి చేయాలని ఉద్దేశంతోనే మంచి కార్యక్రమాలు మొదలుపెడుతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యం లో , యువనేత నారా లోకేష్ సూచనలతో కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ కష్టపడిన ప్రతి కార్యకర్త తల ఎత్తుకొని తిరిగేలా తన ప్రయత్నం మొదలవుతుందని, అందుకు ప్రతి నాయకుడు కార్యకర్త సహకరించాలని చమర్తి తెలియజేశారు. ప్రభుత్వపరంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం మన ధర్మమని, అలాగే పార్టీ పరంగా ప్రతి కార్యకర్తకు అండగా నిలవాల్సిన బాధ్యత తనపై ఉందని, కోట్ల రూపాయలతో ఒంటిమిట్ట తో పాటు అతి త్వరలో అన్ని మండలాలలోనూ అభివృద్ధి పరుగులు పెడుతుందని ,నిజమైన కార్యకర్తల సంక్షేమం తాను చూసుకుంటానని, ప్రజల సంక్షేమం కార్యకర్తలు తీసుకొని ప్రభుత్వానికి ,పార్టీ కి మంచి పేరు తీసుకురావాలని, మన దృష్టి భవిష్యత్తుపై ఉండాలని, మన పని మనం చేస్తే మిగిలిన పని అధిష్టానం చూసుకుంటుందని, కావున ప్రజల కోసం కార్యకర్తలు కార్యకర్తల కోసం పార్టీ పనిచేస్తుందని అందుకు వారిదిగా చమర్తి జగన్మోహన్ రాజు అనే నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా మన రాష్ట్ర రథసారథి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు సంవత్సర కాలంలోనే పింఛన్లు భారీగా పెంచడం గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇవ్వడం, తల్లికి వందనం ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ టిడిపి ప్రభుత్వంలో 15 వేల రూపాయలు ప్రతి ఒక్కరికి చెల్లించడం, మరియు గ్రామాల అభివృద్ధికి త్రాగునీరు సిమెంట్ రోడ్లు మరెన్నో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మన ముఖ్యమంత్రివర్యులు ఒంటిమిట్టకు ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కావున ఒంటిమిట్ట ప్రజలు కార్యకర్తలు మనం తెలుగుదేశం పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని ఒంటిమిట్టలో తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు టిడిపి సీనియర్ నాయకులు ఎస్వి రమణ ఎంవి రమణ లాయర్ రామదాసు పత్తి సుబ్బరాయుడు మౌలాలి లక్ష్మీనారాయణ చలమయ్య నాగమణి రెడ్డి డాక్టర్ శివ శ్రీహరి రాజారెడ్డి బలగం బాలకృష్ణ శివారెడ్డి చంద్ర శీను నరసింహ రెడ్డి సుబ్బరాయుడు (చిన్న) బిజెపి నాయకులు భాను ప్రకాష్ రాజు ఒంటిమిట్ట చెరువు అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డిక్లస్టర్ ఇంచార్జ్, గ్రామ కమిటీ అధ్యక్షులు, మరియు మండల ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో గౌస్ పాషా సచివాలయ సిబ్బంది, ముఖ్యంగా ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# ఖరీఫ్ సీజన్ లో రైతులను కాపాడాలి

**సంబేపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 14**
అన్నమయ్య జిల్లా సంబేపల్లె మండలంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం ఖరీఫ్ సీజను రైతులను కాపాడే విధంగా మండల తహసీల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డితో రైతు సంఘం ముఖాముఖి సమావేశం జరిగింది .ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి మాట్లాడుతూ 2025 సంవత్సరానికి రేపు సీజన్ ప్రారంభం అవుతుంది ఎంఆర్ఓకు వివరించడం జరిగింది. గత సంవత్సరాలలో అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు ఎంతో నష్టపోయి ఉన్నారు. ఇప్పుడు మీరు కూడా మీకు సంబంధించిన అధికారులతో సంప్రదింపులు చేసి రైతుకు కావలసిన వనరులు ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా సకాలంలో రైతులకు అందే విధంగా సహరించాలని ఈ సీజన్ కు సంబంధించిన



బడిన వేరుశనగ, వరి, సన్ ప్లవర్ మిగతా నవదాన్యాలు 90%తో రైతులకు సబ్సిడీ ఇచ్చి రైతులను అదుకోవాలి. గత సంత్సరంలో జిల్లాలో నకిలీ మందులు , విత్తనాలు అందజేశారని ,అదే విధంగా ఈ సంవత్సరం జరిగితే ఎటువంటి వారినైనా ఉపేక్షించము అని ఎమ్మార్వో కు విన్నపించడం జరిగింది. ఎమ్మార్వో సుబ్రమణ్యం రెడ్డి సానుకూలంగా స్పందించి మీరు చెప్పిన విధంగా అధికారులు కానీ రైతులకు కానీ అనుసంధానంగా సమావేశాలు జరిపి రైతులకు న్యాయం చేస్తానని ఈ సమావేశంలో ఆయన చెప్పారు. జిల్లాలో ఉండబడినటువంటి ఆర్టికల్చర్ రైతులు కనీసం నాలుగు సంవత్సరాల నుంచి దిగుబడి రాక తగినంత రేట్లకు నకిలీ మందులు కొని మరి ఎంతో నష్టపోయి ఉన్నారు. ఈ ప్రభుత్వం రైతుల పైన అవగాహన కల్పించి జిల్లాలో కరువు ఒక వైపున మరి ఒక వైపున అకాల వర్షాలతో పెట్టిన పంటలు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటే అవకాశాలు మెండుగా ఉన్నాయని అందుకుగాను ప్రభుత్వం చర్య తీసుకుని రైతులకు ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ అన్నదాత సుఖీభవ, అతి తొందరలో సహకరించితే రైతులు ఈసారైనా సక్రంగా ఫలాలు లేకపోయి దిగుబడి తెచ్చుకుంటే బాగుంటుందని ఈ సమావేశంలో ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి రాయచోటి ఏరియా రైతు సంఘం అధ్యక్షులు హరినాథ్ నాయుడు సంబేపల్లె మండల గౌరవ అధ్యక్షుడు అర్జున్ రెడ్డి, ప్రదానకార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# పూల వ్యాపారి షేక్ సాగు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన టిడిపి యువనేత మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి

**చిన్నమండెం, జనసముద్రం న్యూస్ జూన్ 14**
చిన్నమండెం మండలానికి చెందిన పూల వ్యాపారి షేక్ సాగు మృతి పట్ల మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తనయుడు, టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి, ఘన నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# పప్పిరెడ్డి. పరమేశ్వర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి లు ఇచ్చిన విందులో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి





**రామాపురం, జనసముద్రం న్యూస్ జూన్ 14:-**
రామాపురం మండలం, హసనాపురం గ్రామం,గొల్లపల్లి కు చెందిన టిడిపి నాయకులు పప్పిరెడ్డి. పరమేశ్వర్ రెడ్డి, హరినాథ్ రెడ్డిలు ఇరుగులమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుమారుడు, టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన నిశ్చల్ నాగిరెడ్డికి గ్రామస్తులు మంగళ వాయిద్యాలు, బాణాసంచాలు, పూలదండలతో ఘన స్వాగతం పలికారు.. విందును ఆహ్లాదకరంగా గడిపిన నిశ్చల్ నాగిరెడ్డి, గ్రామస్థుల సత్కారానికి ధన్యవాదాలు తెలిపారు...

# రామాపురం తాసిల్దార్ ను కలిసిన టిడిపి నాయకులు

**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 14**
రామాపురం మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ వెంకటేశ్వర్లను గురువారం చిట్లూరు టిడిపి నాయకులు గాలివీటి సురేంద్రారెడ్డి నాగిరెడ్డి దేవదర్శన రెడ్డి భవనం వెంకటరామిరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకట రమణ నేరుసుపల్లి సహదేవ రెడ్డి ఐ టి డి పి భూషణ్ రెడ్డి లు పుష్పగుచ్చం అభినందించారు ఈ సందర్భంగా మండలంలోని భూ సమస్యలు పైన వారు చర్చించారు భూ సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టి కొరత గతిన పరిష్కరించి మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకరిస్తానని తాసిల్దారు వారికి తెలిపారు



# తేనేటి విందు లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 14**
రామాపురం మండలం, హస్నాపురం గ్రామం శ్రీ ఇరుగులమ్మ జాత్ర మహొత్సవం సందర్భంగా పప్పిరెడ్డి అమర్నాథ్ రెడ్డి, పప్పిరెడ్డి నిలకంటేశ్వర్ రెడ్డి, పప్పిరెడ్డి ప్రకాష్ రెడ్డి,ఇచ్చిన తేనేటి విందులో లిమాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వ ముఖ్యతిగా పాల్గొన్నారు. వారితో వైస్సార్సీపీ నాయకులు మాజీ ఎంపీపీ గడికోట మోహన్ రెడ్డి, రాజారెడ్డి, ఈశ్వర్ రెడ్డి,జడ్పీటీసి మాసన వెంకటరమణ, సూరం వెంకటసుబ్బరెడ్డి, నాగేంద్ర రెడ్డి,బాబుల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, రామచంద్రరెడ్డి, చెన్నారెడ్డి,,వెంకటరామ్రెడ్డి రెడ్డి,వంగిమళ్ళ రమేష్, ,తదితరులు ఉన్నారు



# వికసిత్ భారత్ గ్రామ సభ పెద్దా ఆర్కుర్ గ్రామం కూనవరం మండలము

- రాబోయే కాలంలో ప్రపంచంలో భారతదేశ అగ్రగామి భారతీయ జనతా పార్టీ



**అల్లూరి జిల్లా జన సముద్రం న్యూస్ తేది జూన్ 14**
60 ఏళ్లు పైగా భారత దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అవినీతిలో భారతదేశాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నెట్టగా 11 ఏళ్ల నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ప్రపంచంలో నాలుగవ స్థానానికి అభివృద్ధి చేసిందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు పేర్కొన్నారు ఈరోజు పెదార్కుర్ గ్రామంలో బిజెపి పార్టీ 11 సంవత్సరాలు పూర్తి అయిన నరేంద్ర మోడీ ప్రభుత్వం విజయ సంకల్ప యాత్రలో గాను ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు బిజెపి కూటమి ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో విప్లవాత్మక అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మధ్యతరగతి ప్రజల ఆర్థిక మనుగోలు శక్తిని బిజెపి పెంచిందన్నారు పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం బిజెపి పార్టీ చేసింది అన్నారు పార్టీ గిరిజన నాయకులు పూనెం సురేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో స్థానిక మాజీ సర్పంచ్ చిచ్చడి నారాయణ మండల కన్వీనర్ కరక పవన్ కుమార్ .జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శినోముల సత్యనారాయణ. అంగర రామకృష్ణ పార్టీ సీనియర్ నాయకులు.అంగర నటరాజ్ .హిమాం సాహెబ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు

**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 14**
రామాపురం మండలం, బండపల్లి గ్రామం, పొత్తుకూరు పల్లెకు చెందిన రాజారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వెంటనే సంఘటన స్థలంకు చేరుకొని రాజారెడ్డి పార్థివాదేహాని సందర్శించి నివాళులు అర్పించి అయన మృతికి గల కారణం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారితో వైస్సార్సీపీ నాయకులు కృష్ణ రెడ్డి,మాజీ ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, రవింద్ర రెడ్డి, సురేంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.



# రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం

- విత్తనాలు పంపిణీ చేసిన టిడిపి యువ నేత నిశ్చల్ నాగిరెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 14:**
అన్నమయ్య జిల్లా, రాయచోటి మండలం చెన్న ముక్కపల్లి గ్రామం పరిధిలోని దొల్లవారిపల్లె సచివాలయంలో వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులకు వ్యవసాయానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం రైతుల్లో ఆనందాన్ని కలిగించింది. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి

- కొత్త న్యాయ చట్టాల మీద ప్రతి ఒక్కరూ పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి





**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 14:**
శుక్రవారం నాడు మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు ఎస్పీ.యం.వెంకటాద్రి ఈ సమావేశంలో ఇటీవల జిల్లా పరిధిలో చోటు చేసుకున్న ముఖ్య నేర సంఘటనలు, వాటిపై చేపట్టిన విచారణలు, పరిష్కారాల పురోగతి పెండింగ్ లో ఉన్న గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174 సిఆర్పీసీ కేసులు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా సిసిటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. అలా అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసులు మరియు వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందని తెలిపారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ కు సంభందించిన అధికారులను వారి యొక్క కేసుల వివరాలు సిసిటీఎన్ఎస్ లో నమోదు చేశారో లేదో అని అరా తీశారు. సిసిటీఎన్ఎస్ లో ముఖ్యంగా గ్రేవ్ కేసులు నాన్ గ్రేవ్ కేసుల లో పార్ట్ 1, పార్ట్ 2 సీడీలు అప్డేట్ గా ఉండేటట్టు చూసుకోవాలన్నారు, మర్డర్ కేసుల్లో, 174 కేసుల్లో త్వరితగతిన పురోగతి పొందే విధంగా చూసుకుంటూ అభియోగ పత్రాలను వీలైనంత త్వరగా కోర్ట్ లో దాఖలు చేయాలన్నారు. గంజాయి వినియోగించే వారి వివరాలను బట్టి వారికి కౌన్సిలింగ్ లేదా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా సంబంధిత నేరాలపై ప్రత్యేక శ్రద్ధతో దర్యాప్తు జరపాలి, దొంగతనాలు జరగకుండా చూడాలని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త న్యాయ చట్టాల మీద అవగాహన కలిగివుండాలని, నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కాప్స్ పైన అందరూ దృష్టి పెట్టాలని మరియు ఆల్టర్నేషన్ రిపోర్ట్స్ సరిగా ఉందో లేదో చూసుకోవాలన్నారు. ఐటీ యాక్ట్ కేసుల్లో కోర్ట్ వారికి అభియోగపత్రం సమర్పించారో లేదో, లేదంటే ఎందుకు వేయలేదు, ఒకవేళ కోర్టు వారు సీసీ నెంబర్ లేదా పిఆర్ సి ఇవ్వకపోతే, సంబంధిత కోర్టు కానిస్టేబుల్ తో సమన్వయం అయ్యి సీసీ నెంబర్ లేదా పిఆర్ సి నెంబర్ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని తెలియజేశారు. అందరు అధికారులు సీడీ ఫైల్స్ సిసిటీఎన్ఎస్ లో అప్లోడ్ అవుతున్నాయో లేదో అనేది తప్పనిసరిగా చూసుకోవాలని అలా అయితే మనం ఖచ్చితంగా సమాచారాన్ని పొందగలమని అదనపు ఎస్పీ గారు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. సమావేశానికి హాజరైన పోలీసు అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాల స్థితిగతులు, పట్టుబడిన నిందితుల వివరాలు, విచారణ పురోగతి, నేర నివారణకు చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ కి వివరించారు. సమిష్టి కృషి, సమన్వయంతో పనిచేసి జిల్లాలో నేరనియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అదనపు ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మదనపల్లి డిఎస్పీ శ్రీ.ఎస్. మహేంద్ర , స్థానిక పోలీసు అధికారులు, మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# చింతూరు మండలంలో తూ... తూ....మంత్రంగా అక్రమ తొలగింపు చర్యలు

- ప్రధాన న్యాయస్థాన తీర్పు నిర్వీర్యం చేస్తున్నా రెమోఅధికారులు అలోచించాలి!!
- అధికారులు కొందరి ప్రలోబాలకు,,తల వంచి, చట్ట మును తీరస్కరిస్తున్నారా!!




**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 14**
అల్లూరి జిల్లా వ్యాప్తంగా ప్రధాన కోర్టు ఆదేశాలతో మొదలైన R/B రోడ్డుకు ఇరువైపులా అక్రమ తొలగింపు చర్యలు పాడేరు, మొదలుకొని రంపచోడవరం, మారేడుమిల్లి, వరకు కోర్టు ఆదేశాల ప్రకారం జరిగిన అక్రమ తొలగింపు చర్యలు చింతూరు మండలంలో ఊహించిన విధంగానే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. ఏదైతే జిల్లా కలెక్టర్ వారు అక్రమ తొలగింపు ఆగదు అని పేపర్ ప్రకటన ఇచ్చారో దానికి వ్యతిరేకంగా చింతూరు మండలంలో కొనసాగుతుంది. దీనికి ప్రధాన కారణం అప్పటికి అప్పుడు ఏర్పాటు చేసుకున్న వ్యాపార వర్తక సంఘాలు మరియు డ్రైనేజీ కమిటీలు అంటూ ఏర్పాటు చేసుకోవడం మరోపక్క పోలవరం అంటూ అధికారులపై ఒత్తిడి తీసుకురావడం, చింతూరు మండలంలో పోలవరం సర్వే జరుగుతున్న సంగతి అధికారులకు తెలిసిందే అయినా సరే కోర్టు ఆదేశాలు కాబట్టి అక్రమ కట్టడాలు తొలగించాల్సిందే కాబట్టి కలెక్టర్ వారి సూచనలతో అధికార యంత్రాంగం ఎర్రంపేట నుండి కొలతలు మార్కింగ్ మొదలుపెట్టారు. ఇంతలో రెండు రోజులు ఆఫీసులకు సెలవులు వచ్చాయి.ఒకటి బక్రీద్ పండుగ మరుసటి రోజు ఆదివారం ఇలా రెండు రోజులు సెలవులు రావడం తర్వాత రోజు నుండి తూతూ మంత్రంగా సాగుతూ వచ్చిన తొలగింపు చర్యలు వర్తక సంఘాలు మరియు డ్రైనేజీ కమిటీలు ఏర్పడి ప్రధాన కోర్టు ఆదేశాలతో పనిలేకుండా అధికారులు పనితీరు కొనసాగిస్తున్నారు. అసలు చింతూరులో %=/దీ% స్థలాల్లో అక్రమంగా నిర్మించి వ్యాపార గృహ సముదాయాలు ఏర్పాటుకు ఏరకంగా పోలవరం ప్యాకేజీ వర్తిస్తుందో అర్థం కాని పరిస్థితి ఒకవేళ అర్హత లేకుండా పోలవరం ప్యాకేజీ వర్తింపజేస్తే ప్రజాధనం దుర్వినియోగమే అవుతుంది. కాబట్టి చింతూరు మండల గ్రామాలలో అక్రమ తొలగింపు కోసం కోర్టు ఆదేశాలు మరియు జిల్లా కలెక్టర్ వారి సూచనలతో జరుగుతున్న తొలగింపు విషయాలను తొలగింపు గ్రామాల స్థానిక సర్పంచులు మరియు పెసా కమిటీలను సమావేశపరిచి కోర్టు యొక్క ఆదేశాల గురించి తెలియజేయవలసిన అవసరం సంబంధిత అధికారులకు ఉంటుందా! లేదా! అనే విషయాన్ని పత్రిక ముఖంగా చట్టి గ్రామ పెసా కమిటీ డిమాండ్ చేస్తూ, ఇప్పటికైనా కోర్టు ఆదేశాలు, కలెక్టర్ సూచనలు గురించి తొలగింపు జరుగుతున్న గ్రామాల స్థానిక సర్పంచులు పెసా కమిటీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు తెలియజేయవలసిందిగా కోరుకుంటున్నాము.

# ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం జరుపుతున్న బూటకపు ఎన్కౌంటర్లను వెంటనే నిలిపివేయాలి

- సిపిఐ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు



**రాయచోటి జనసముద్రం న్యూస్, జూన్ 14**
ఆపరేషన్ కగారు పేరుతో బూటకపు ఎన్కౌంటర్లను వెంటనే ఆపేయాలి అని సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి బంగారరావ్ డిమాండ్ చేశారు. సీపీఐ(యమ్.యల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కమిటీ సమావేశం రాయచోటి టౌన్ లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి బంగారావు, రాష్ట్ర స్టాండింగ్ కమిటీ సభ్యులు, అన్నమయ్య జిల్లా ఇన్చార్జి ఉదయ్ కిరణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కామ్రేడ్ బంగారావు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను ముందస్తుగా కస్టడీలోకి తీసుకుని, విచారణ న్యాయ ప్రక్రియ పాటించకుండా అతికిరాతకంగా చంపుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా కూడా కనీసం చర్చలకు పూనుకోకుండా బూటకపు ఎన్కౌంటర్ కు పాల్పడటం చాలా దారుణం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి దాడులను నిలిపివేసి ఈ హత్యలపై న్యాయ విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు పరచడంలో గోరంగా విఫలం అయి కూడా గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్ )లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్, జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య పి రమణ సుజాత సుబ్బయ్య జయసింహా ఆంజనేయులు లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ విధానాలపై జులై 9న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలి...

- కాంగ్రెస్ పార్టీ ఆశా కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం అమలు చేయాలి..
- సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ.




**దామరచర్ల మండలం.జూన్ 14.(జనసముద్రం న్యూస్):**
మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు,మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి ఆధ్వర్యంలో మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు,ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై 10 కేంద్ర కార్మిక సంఘాలు జులై 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి రాగానే ఆశా కార్మికుల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18 వేలు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు,ఆశాల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకత్వంలో ఆరోగ్యశాఖ మంత్రి,రాష్ట్ర ఉన్నత అధికారులకు,ఎమ్మెల్యేలకు,మంత్రులకు,అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించలేదని అన్నారు,ఎన్ హెచ్ఎం స్కీంలో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారని వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ డెలివరీల సందర్భంగా రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఉంటున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు,కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు మాత్రం అమలు చేయలేదని దీనివల్ల తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశా వర్కర్లు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,కరోనా కాలంలో ఆశల శ్రమను గుర్తించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లు గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డులను ప్రకటించింది,కానీ కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు పైగా ఎన్ హెచ్ఎం స్కీంకు బడ్జెట్ ను తగ్గిస్తున్నారు,కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంగం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా నిర్వహించే పోరాటాలలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్,సిఐటియు సీనియర్ నాయకులుపాపా నాయక్,యూనియన్ నాయకులు ఎస్ జయమ్మ,జె పద్మ,డి శారద,కె దేవి,కవిత,బి సావిత్ర,ఎస్.కె గౌస్య,రమణ కుమారి,తులసి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# యానిమేటర్ చేతివాటం సభ్యులకు తెలియకుండా వారి పేర్లతో సుమారుగా నాలుగున్నర కోట్లు రూపాయలు స్వాహా



**జనసముద్రం న్యూస్ పల్నాడు బ్యూరో, జూన్ 14.**
వివరాల్లోకెళ్తే గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం గుంటూరు రూరల్ మండలం అయినటువంటి చోడవరం గ్రామంలో 2021 అనగా సుమారు ఐదు సంవత్సరాల నుండి యానిమేటరుగా పనిచేయుచున్న కంచర్ల భవ్య శ్రీ. ప్రతినెల గ్రూపు సభ్యుల నుంచి లోన్లకు సంబంధించి నగదు వసూలు చేసి బ్యాంకులో కడుతున్నదని డ్వాక్రా మహిళలు తెలిపారు. కానీ గత నాలుగు రోజుల క్రితం గుంటూరు కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది మా గ్రామానికి వచ్చి మా గ్రామానికి వచ్చి మీ ఒక్కొక్కరి పేరు మీద లక్ష రూపాయలు రుణము ఉన్నదని మహిళలకు తెలిపారు. ఈ సంఘటన విని స్పందించిన మహిళలు. మేము ఎటువంటి రుణం తీసుకోలేదని మహిళలంతా కలిసి నల్లపాడు పోలీస్ స్టేషన్కు వెళ్లి రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. శుక్రవారం చోడవరం గ్రామానికి వచ్చిన మీడియా ప్రతినిధులకు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానిమేటర్ భవ్యశ్రీ దగ్గర మా గ్రూపులు సంబంధించి మా డేటా మొత్తం అనగా మా ఆధార్ కార్డులు మా డ్వాక్రా గ్రూపు సంబంధించిన కాగితాలు మొత్తం బ్యాంకు లావాదేవీలు తన దగ్గరే ఉంచుకున్నదని ఆమె మా పేరుమీద బ్యాంకులోన్ తీసుకున్నదని కలెక్టర్ గారి కార్యాలయం నుంచి వచ్చిన అధికారికి తెలియజేశారు. కానీ నల్లపాడు పరిధిలో ఉన్న బ్యాంకు కి మాకు ఎటువంటి సంబంధం లేదు మా బ్యాంకు లావాదేవీలు మొత్తం ఏటుకూరు చైతన్య గ్రామీణ బ్యాంకులో మా అకౌంట్లు ఉన్నాయని డ్వాక్రా గ్రూపు సభ్యులు అందరూ తెలియజేశారు. మహిళలందరూ కలిసి భవ్యశ్రీని అదుపులోకి తీసుకొని విచారించాలని మా పేరు మీద ఉన్న లోన్లు అన్ని మాఫీ చేయాలని మహిళలందరూ కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కానీ యానిమేటర్ భవ్య శ్రీ అజ్ఞాతంలోకి వెళ్లిన 43 మంది గ్రూపుల డ్వాక్రా సభ్యులను ఇబ్బందికి గురి చేశారని మహిళలు ధర్నా చేశారు.'

# చింతూరు మండలంలో తూ... తూ....మంత్రంగా అక్రమ తొలగింపు చర్యలు

- ప్రధాన న్యాయస్థాన తీర్పు నిర్వీర్యం చేస్తున్నా రెమోఅధికారులు అలోచించాలి!!
- అధికారులు కొందరి ప్రలోబాలకు,,తల వంచి, చట్ట మును తీరస్కరిస్తున్నారా!!

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 14**
అల్లూరి జిల్లా వ్యాప్తంగా ప్రధాన కోర్టు ఆదేశాలతో మొదలైన R/B రోడ్డుకు ఇరువైపులా అక్రమ తొలగింపు చర్యలు పాడేరు, మొదలుకొని రంపచోడవరం, మారేడుమిల్లి, వరకు కోర్టు ఆదేశాల ప్రకారం జరిగిన అక్రమ తొలగింపు చర్యలు చింతూరు మండలంలో ఊహించిన విధంగానే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. ఏదైతే జిల్లా కలెక్టర్ వారు అక్రమ తొలగింపు ఆగదు అని పేపర్ ప్రకటన ఇచ్చారో దానికి వ్యతిరేకంగా చింతూరు మండలంలో కొనసాగుతుంది. దీనికి ప్రధాన కారణం అప్పటికి అప్పుడు ఏర్పాటు చేసుకున్న వ్యాపార వర్తక సంఘాలు మరియు డ్రైనేజీ కమిటీలు అంటూ ఏర్పాటు చేసుకోవడం మరోపక్క పోలవరం అంటూ అధికారులపై ఒత్తిడి తీసుకురావడం, చింతూరు మండలంలో పోలవరం సర్వే జరుగుతున్న సంగతి అధికారులకు తెలిసిందే అయినా సరే కోర్టు ఆదేశాలు కాబట్టి అక్రమ కట్టడాలు తొలగించాల్సిందే కాబట్టి కలెక్టర్ వారి సూచనలతో అధికార యంత్రాంగం ఎర్రంపేట నుండి కొలతలు మార్కింగ్ మొదలుపెట్టారు. ఇంతలో రెండు రోజులు ఆఫీసులకు సెలవులు వచ్చాయి.ఒకటి బక్రీద్ పండుగ మరుసటి రోజు ఆదివారం ఇలా రెండు రోజులు సెలవులు రావడం తర్వాత రోజు నుండి తూతూ మంత్రంగా సాగుతూ వచ్చిన తొలగింపు చర్యలు వర్తక సంఘాలు మరియు డ్రైనేజీ కమిటీలు ఏర్పడి ప్రధాన కోర్టు ఆదేశాలతో పనిలేకుండా అధికారులు పనితీరు కొనసాగిస్తున్నారు. అసలు చింతూరులో R/B స్థలాల్లో అక్రమంగా నిర్మించి వ్యాపార గృహ సముదాయాలు ఏర్పాటుకు ఏరకంగా పోలవరం ప్యాకేజీ వర్తిస్తుందో అర్థం కాని పరిస్థితి ఒకవేళ అర్హత లేకుండా పోలవరం ప్యాకేజీ వర్తింపజేస్తే ప్రజాధనం దుర్వినియోగమే అవుతుంది. కాబట్టి చింతూరు మండల గ్రామాలలో అక్రమ తొలగింపు కోసం కోర్టు ఆదేశాలు మరియు జిల్లా కలెక్టర్ వారి సూచనలతో జరుగుతున్న తొలగింపు విషయాలను తొలగింపు గ్రామాల స్థానిక సర్పంచులు మరియు పెసా కమిటీలను సమావేశపరిచి కోర్టు యొక్క ఆదేశాల గురించి తెలియజేయవలసిన అవసరం సంబంధిత అధికారులకు ఉంటుందా! లేదా! అనే విషయాన్ని పత్రిక ముఖంగా చట్టి గ్రామ పెసా కమిటీ డిమాండ్ చేస్తూ, ఇప్పటికైనా కోర్టు ఆదేశాలు, కలెక్టర్ సూచనలు గురించి తొలగింపు జరుగుతున్న గ్రామాల స్థానిక సర్పంచులు పెసా కమిటీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు తెలియజేయవలసిందిగా కోరుకుంటున్నాము.



## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం







యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.14)
జనసముద్రం న్యూస్

బీబీనగర్ పి.ఆర్.జి గార్డెన్స్ లో 717 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంత రావు,అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు.ఈ సందర్బంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..పేదలకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషం అని గత కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంగా ఇందిరమ్మ ఇండ్ల మజూరు పత్రాలు పంపిణీ జరుగితుందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్సలు బాగోలేకపోయినా,ప్రతినెల వడ్డీ,అసలు రూ.6,500 కోట్లు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు,సన్నబియ్యం అందజేస్తున్నామని అన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విదంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు.నియోజకవర్గానికి హెచ్ఎండిఏ నిధుల 56కోట్లు మంజూరు అయ్యాయని బీబీనగర్ కు 16కోట్ల రూపాయలతో పనులు ప్రారంబిస్తామని అన్నారు.గత ప్రభుత్వంలో 10సంవత్సరాలలో వచ్చిన నిధులు ఇప్పుడు 18నెలలలో తీసుకొచ్చామని అన్నారు.నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ది చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయ గౌడ్,గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,స్థానిక మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,సీనియర్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,సంధిగారి బసవయ్య,బండారు ఆగమయ్య గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,గూడూరు నిఖిల్ రెడ్డి,తాళ్ల శ్రీనివాస్ గౌడ్,కడెం రాజేష్ బాబు,బెజ్జంకి నరేందర్ రెడ్డి,సంకూరి కృష్ణ,గండు బసవయ్య యాదవ్,చింతల శ్రీనివాస్ రెడ్డి,కాటేపల్లి గోపాల్ రెడ్డి,దండెంప్రభాకర్,కవాడపు శివారెడ్డి,భాషబోయిన మల్లేష్ యాదవ్,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,నాయకులు ఆలేటి నర్సింగ్ రావు,పంజాల ఆంజనేయులు గౌడ్,దేశం శ్రీనివాస్ గౌడ్,కలకొండ జయప్రకాష్,దూడల మధు,రంగోల్ల వంశీ ముదిరాజ్,తోట మహేష్,రామావత్ సురేష్ నాయక్,రంగోల్ల సతీష్ ముదిరాజ్,బండారి మహేందర్,బర్ల మల్లికార్జున్ రెడ్డి,ఎండీ.హర్షద్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయండి.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

**- వార్షిక తనిఖీల్లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.**
**- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- సారంగాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు , సిబ్బంది పనితీరు భేష్**




( జనసంద్రం న్యూస్. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. వార్షిక తనిఖీ లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.

ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.

విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్పరిధిలోనిగ్రామాలనుతరుచూసందర్శించాలనా న్నరు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు.

సందర్బంగా పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ0లో 5 ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు.

అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీఉపయోగిస్తున్నదాని గురించి అధికారులకు సిబ్బందికిపూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.

ముందుగా1993 సంవత్సరంలో సారంగాపూర్ మండలం బట్టపల్లి పోతారం, నేరెళ్ల మధ్యదారిలో రోడ్డు పై మావోయిస్టులు అమర్చిన మందు పాత్రర పేలి అమరుడైన కానిస్టేబుల్ రాజయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఘటించారు.

యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సారంగాపూర్ ఎస్.ఐ లు దత్తాద్రి, సదాకర్, కుమారస్వామి, సుధీర్ రావు. సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువు-పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు:మెట్టు బాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.14)
జనసముద్రం న్యూస్ :

పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శుక్రవారం రోజు ఉదయం జయశంకర్ బడిబాట సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోచారం మున్సిపాలిటీ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి పాల్గొన్నారు.ఆర్జీకె మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు ఆయన చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్బంగా మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు చాలా మెరుగుపడ్డాయని ప్రభుత్వం ఉచిత యూనిఫాం పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు అందిస్తుంది ప్రభుత్వపాఠశాలలో నాణ్యమైన విద్యను ప్రభుత్వంచే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఆయన అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాన్ని కోరిక మేరకు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విద్యా వాలంటీర్ కు నా సొంత ఖర్చులతో ప్రతినెల జీతాన్ని ఇస్తానని విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్ అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆర్ జి కె లో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలను ప్రైవేటు పాఠశాలకు దీటుగా అన్ని వసతులు కల్పిస్తూ సుందరీకరణంగా తీర్చిదిద్దుటకు సహకరించిన మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏం సరిత డి జంగారెడ్డి సరిత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





జనసముద్రం న్యూస్ ప్రతినిధి
తాండూరు (జూన్ 14)

యాలాల్మండల కేంద్రంలో యాలాల్ మండలానికి సంబంధించిన 408 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను తీసుకున్న లబ్ధిదారులు (మహిళలు) ఆనందం వ్యక్తం చేసి, ప్రభుత్వానికి,ఎమ్మెల్యేగారికిధన్యవాదాలు తెలిపారు. అనంతరం యాలాల్ మండల కేంద్రంలోని దర్గాలో ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో అధికారులు, స్తానిక నాయకులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్మెన్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



జనసముద్రం న్యూస్ జూన్ 14 ఇల్లంతకుంట

శుక్రవారం హైదరాబాదులో తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లంతకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంచైర్మెన్ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క చిత్రపటం లడ్డు మరియు స్వామివారి ముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మహిళా కమిషన్ చైర్మన్ ని ఒకసారి దేవస్థానం దర్శనం కోసం రావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోడిశాల పరమేష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, ఎం డి లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫకీర్ కొండల్ రెడ్డి జన్మదిన గా దివాంగులకు వీళ్ళు చైర్లు పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ

జనసముద్రం న్యూస్ జూన్ 14
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :



భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఫక్కిర్ కొండల్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సల్ల పాండు గారి సౌజన్యంతో సుమారు 510 నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది,అలాగే గ్రామంలో ముగ్గురు దివ్యాంగులకు కొండల్ రెడ్డి వీల్ చైర్లు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేశ్, ప్రధాన ఉపాధ్యాయురాలు వినోద,శోభ, సరిత, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర మహేష్, శ్రీనివాస్, జహంగీర్, వెంకటరెడ్డి,అఖిల్,హర్షిత్,వంశీ,శివ,బన్నీ,తరుణ్తదితరు లు పాల్గొన్నారు .

## అమ్మాపురం గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట





తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ జూన్14:

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామం లో శుక్రవారం అమ్మ మాట %-% అంగన్వాడి బాట. అక్షరాభ్యాసం కార్యక్రమం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించబడింది. అమ్మపురం గ్రామ అంగన్వాడి సెంటర్లో మరియు కొత్తగూడెం జి కె తండా సెంటర్లు ల టీచర్లు మహిళలు తల్లులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. పిల్లల తల్లులతో మూడు నెలలు నిండిన వారికి అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగినది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంగన్వాడీ సూపర్వైజర్ ఎస్ కె గౌస్యా. ఏ సి డి పి ఓ ఇందిరమ్మ .మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడీ పథకాలు, పోషకాహార కార్యక్రమాలు, మరియు మహిళా శిశు సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్య, మానసిక అభివృద్ధి కోసం ప్రతి తల్లి తండ్రి అంగన్వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. 3 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాభ్యాసం ఆటపాటల ద్వారా నేర్చుకునే పరిజ్ఞానం పోషకాహార వసతులు ఆరోగ్య పరీక్షలు, రోగ నిరోధక చర్యలు మహిళలు, తల్లులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహనపొందేలా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గారు తుమ్మల వెంకటేశ్వర్లు. యాకుబ్ రెడ్డి. అంగన్వాడీ టీచర్లు, పద్మ . కవిత .సరోజన .అలివేలు .సరస్వతి. వసంత అంగన్వాడి ఆయాలుఆశకార్యకర్తలు మహిళలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి వివేక్ జువ్వాడి నర్సింగరావు



( జనసముద్రం న్యూస్. జిల్లా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )

రాష్ట్ర మంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్జువ్వాడినర్సింగరావులుశక్రవారంహైదరాబాదుల ోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని పిసిసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు.

## మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
(జూన్.14) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కొండమడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కడం జంగయ్య మనమరాలు మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతలసుదర్శన్ రెడ్డి,నాయకులు కడెం సాయిలు,మంగ అశోక్,కనకబోయిన రాజమల్లేష్,బద్దం మాధవరెడ్డి.కడెం పాండు,సాయి,కడెం కిరణ్,ఎండి.మున్నా తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

( జనసముద్రం న్యూస్. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ 13వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించారు విద్యార్థులతో అక్షరాలు. దిద్దించారు అనంతరం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పోషణతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు మూడు నుంచి ఆరేళ్ల పిల్లల నమోదు ఫ్రీ స్కూల్ హాజరు పెంచడం ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడీ కేంద్రం బడులలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి సిలబస్ రూపొందించారని ఆటపాటలతో పిల్లలకు విద్యా సృజనాత్మక వెలికి తీయడం జరుగుతుందన్నారు అంగన్వాడిలోని పిల్లలకు ప్రభుత్వం యూనిఫాంలో ఆటవస్తులు ఫర్నిచర్ మ్యాట్లు ప్రియదర్శిని పుస్తకాలు అందిస్తుందన్నారు అంగన్వాడి బడి ద్వారా మెరుగైన సేవలు అందజేస్తుందని తల్లిదండ్రులు దగ్గర నుండి అంగన్వాడిలో పిల్లలు చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో తిరుమల గంగాధర్ తో పాటు అంగన్వాడీ కేంద్ర నిర్వాహకులు చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అట్ట హాసంగా గ్లోబల్ హై స్కూల్ ప్రారంభోత్సవం





( జనసముద్రం న్యూస్. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అటుకుల గిన్ని రహీమత్ పుర లో నూతనంగా నెలకొల్పబడిన గ్లోబల్ హై స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మజీద్ ఏ అయేషా మౌలానా ముస్తాక్ హాజరయ్యా రు.

గ్లోబల్ హై స్కూల్ వాతావరణం పిల్లల మానసిక, శారీరక ఎదుగుద లకు అనుగుణంగా ఆహ్లాదకరంగా ఉందనితెలిపారు.ప్రారంభించినమొదటి సంవత్సరంలోనే కోరుట్ల పట్టణ పరిసర గ్రామలలోని తల్లిదండ్రుల అత్యధిక ఆధారణాభిమానాలు పొంది అధిక అడ్మిషన్లు సాదించినందుకు స్కూల్ ప్రిన్సిపాల్ మిర్జా మునవర్ ఆలీ బైగ్ వ్యక్తం చేస్తూ స్కూల్ జూన్ 16 సోమవారం నుండి తరగతులు నిర్వహించడం జరుగుతుంది అని స్కూల్ ప్రిన్సిపాల్ మిర్జా మునవర్ ఆలీ బైగ్ తెలిపారు.

కార్యక్రమంలో గ్లోబల్ హై స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ మిన్హాజ్,స్కూల్ ప్రిన్సిపాల్ మిర్జా మునవర్ ఆలీ బైగ్, మాజీ కౌన్సిలర్లు, ఆడెపు మధు, బాబా భాయ్, కోరుట్ల,ఎంఐ ఎం పట్టణ అధ్యక్షుడు ఎండి రఫీ, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి వసీం, కోరుట్ల వ్యాపారవేత్త అజరుద్దీన్, సమాజ్వాది పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముజాహిద్, మహమ్మద్ అలీ మెమోరియల్ ట్రస్ట్ అధినేత మసూద్ అలీ,అడ్వకేట్అమీర్, పాత్రికేయులు మిర్జా ముక్రం బైగ్, ఎండిసుజాతఅలీ,ఎండిజమీల్,తదితరులుపాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్ గిరి నూతన కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి నియామకం



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ,(జూన్.14) జనసముద్రం న్యూస్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా:-తెలంగాణ ప్రభుత్వం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ పదవిలో కీలక మార్పు చేసింది.ఇప్పటి వరకు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గౌతం పోట్రూ,ఐఏఎస్ (2015)2 సింగరేణి కొలియరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ (పర్సనల్ & అడ్మినిస్ట్రేషన్)గా బదిలీ చేస్తూ గురువారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది.ఆయన స్థానంలో మిక్కిలినేని మను చౌదరి,ఐఏఎస్ (2017)ను మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది.సిద్దిపేట జిల్లాలో కలెక్టర్ గా సేవలందించిన మను చౌదరి,సంక్షేమ పథకాల అమలు,ప్రజల ఫిర్యాదులపై స్పందనలో తనదైన ముద్రవేసారు."కార్యాచరణలో స్పష్టత, ప్రజలతో నేరుగా సంబంధం" ఆయన పరిపాలనకు మంచి గుర్తింపు సాధించిపెట్టింది. బదిలీపై వెళు తున్న కలెక్టర్ గౌతం పొట్రు జిల్లాలో సమర్థవంతంగా తన విధులను సక్రమంగా నిర్వహించి నాడని పలువురు కొనియాడారు.

## దివికేగిన మానవ మూర్తి





జనసముద్రం న్యూస్,దేవరకొండ జూన్ 14:

దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి మామగారైన శ్రీ,, శే. మద్దెల ప్రసాద్ గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు వారి సంస్మరణ సభ సందర్భంగా శ్రీ,, శే. మద్దెల ప్రసాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

## ఎమ్మెల్యే సత్యం ఆధ్వర్యంలో పాటల పల్లకిలో పోస్టర్ ఆవిష్కరణ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

తెలంగాణ కవి గాయకులు నేర్నాల కిషోర్ మరియు టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర నాయకులు చక్రాల రఘు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళకారుల ఆధ్వర్యంలో కరీంనగర్ కళాభారతిలో పాటల పల్లకిలో 12గంటల కార్యక్రమం భారీ ఎత్తున జరగనున్నందున ఇట్టి కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లిసత్యంగారినికలిసి కవి గాయకులు కళాకారులు కలిసి ఆహ్వానించడం జరిగింది పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ప్రజా ఉద్యమ గాయకులు గుమ్మడి జలపతి ఉద్యమ కవి గాయకులు గసిగంటి కుమార్, బొనగిరి సదానందమ్, గాజే సంజీవ్ కుమార్,




ములుగురి మధు, డొలక్ రాజు, కండే నగేష్, జంపన్న, తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దామెర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో అక్షరాభ్యాసం మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ






జనసముద్రం న్యూస్ జూన్ 14,ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో శుక్రవారం రోజున మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ దామెర ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అక్షరాలు దిద్దించారు, వల్లించారు, ముందుగా పాఠశాలలో నూతనంగా ఒకటో తరగతి లో అడ్మిషన్లు తీసుకున్న తల్లిదండ్రులకు చిన్నారులకు పుష్పగుచ్చాలి ఇచ్చి పాఠశాల బృందము స్వాగతం పలికారు,

ఈ కార్యక్రమం లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి,ప్రధానోపాధ్యాయులు,అలివేణి, తిరుపతి,ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు,సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు,తల్లిదండ్రులుపాఠశాలశ్రేయోభిలాషులుపాల్గొనడ ం జరిగింది.

## మైనర్ల కు వాహనాలు ఇస్తే వాహన యజమానుల మీద కేసులు

- లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వకండి
- ఎదుటివారి ప్రాణాలతో చెలగాటం ఆ ఆడుకోకండి

జన్నారం మండల పోలీస్



ఖానాపూర్నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూన్ 14

తల్లిదండ్రులు కానీ వాహన యజమానులు కానీ తమ చిన్న చిన్న పనుల కోసం చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చి వారికి ఎలాంటి అవగాహన లేకున్నా వాళ్ల అవసరాల కోసం చిన్నపిల్లలకు వాహనాలు అలవాటు చేసి రహదారిపై పంపడంతో వారికి అవగాహన లేక వారికి వారే బోర్లా పడడం గానీ ఎదుటివారి వాహనాలకు తగిలించడం గాని జరుగుతుంది వాటి వలన ఎదుటివారికి తీవ్ర గాయాలు కానీ ఇబ్బందులు కానీ ఎదురవుతున్నాయి.

కనీసం అవగాహన లేని పిల్లలకు పూర్తి మైనర్లకు లైసెన్సు లేని వారికి వాహనాలు ఇవ్వడంతో వారు ఎదురుగావచ్చేవాహనదారులకు ఇబ్బంది కలిగించేలా వాహనాలు నడుపుతున్నారు అవగాహన లేని డ్రైవింగ్ తో ఎదుటివారి జీవితాలతో ఆడుకుంటున్నారు వాటి వల్ల మీ పిల్లలకు కూడా గాయాలుతో పడడంతో మీ కుటుంబం కూడా కష్టాలలోకి పడుతున్నారు. ఒక్క క్షణం ఆలోచించి పిల్లలకు గాని లైసెన్సు లేని వారికి గాని వాహనాలు ఇచ్చి రోడ్డుపై జరిగే ప్రమాదాలకు కారకులు కాకండి అంటూ జన్నారం లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జన్నారం పోలీస్ ఎస్ఐ జి అనుష ఆదేశాల మేరకు జన్నారం మండల పోలీస్, లైసెన్సు లేనిడ్రైవర్లు మైనరు గా వాహనాలు నడిపే వారికోసం తనిఖీలు నిర్వహించారు.

లైసెన్స్ లేనివారికి మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని జన్నారం పోలీస్ శాఖ తెలిపింది.

## తాండూరు నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేద ఎవరూ ఉండొద్దు అనేదే నా లక్ష్యం -ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
తాండూరు (జూన్ 14)





బషీరాబాద్ మండల పరిధిలోని గుర్రాల అనంతమ్మ గార్డెన్స్ లో బషీరాబాద్ మండలానికి సంబంధించిన 461 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేదోడి సొంతింటి కళ నిజం చేసుకోవడంలో నేను భాగస్వామ్యుడిని అవ్వడం సంతోషంగా ఉందనీ అన్నారు. బషీరాబాద్ మండలం వెనకబడ్డది, కాబట్టి మండలానికి ఎక్కువ ఇండ్లు మంజూరు చేస్తా,ఇళ్లు రానివారు బాధపడొద్దు, వచ్చే లిస్ట్ లో అందరికి ఇస్తాం అని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ,ఇందిరమ్మ ఇళ్ల కోసం నయాపైసా ఎవ్వరికి ఇవ్వొద్దనీ అన్నారు.ఇళ్లు నిర్మించిన వారికి నాలుగు విడతల్లో రూ.5 లక్షలు అందిస్తామని అన్నారు.మొదటి బిల్లు - బిస్మెంట్ నిర్మించిన తర్వాత 1 లక్ష, రెండవ బిల్లు - గోడలు కట్టిన తర్వాత 1 లక్ష, మూడవ బిల్లు - స్లాబ్ వేసిన తర్వాత 2 లక్షలు, నాల్గవ బిల్లు - ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత 1లక్ష అందిస్తారని తెలిపారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.లబ్ధిదారుల (మహిళల) దగ్గరకే వచ్చి మంజూరు పత్రాలను అందిస్తున్నామని అన్నారు.సంక్షేమ పథకాలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని అన్నారు. రాష్ట్రంలో పేదోడు సన్నబువ్వ తినాలనే సంకల్పంతో, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం అందిస్తున్నామని గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదనీ అన్నారు. బషీరాబాద్ లో ప్రజలు, ప్రజారోగ్యం బాగుండాలని 30 పడకల ఆస్పత్రిని మంజూరు చేయించానని తెలిపారు.నేను మాటలు చెప్పే మనిషిని కాదు, పని చేసి చూపిస్తాననిఅన్నారు. బషీరాబాద్ మండలంను 300 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం అని తెలిపారు.జూనియర్ కాలేజీకి మౌలిక సదుపాయాలు కల్పించాం, తరగతులు ప్రారంభం అయ్యాయని అన్నారు. త్వరలో మహిళలకు 2500 ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ గారు,బషీరాబాద్ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు,మండల, గ్రామ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పీసీసీ ఇంచార్జ్ శ్రీ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ లో పాల్గొన్న పోత్నక్

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :







తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం మరియు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం అంశాలపై ఈరోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ శ్రీ మీనాక్షి నటరాజన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గార్ల రాష్ట్రపరిశీలనకులతో జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ జూమ్ మీటింగ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిశీలికుడు పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మరియు అన్ని నియోజకవర్గ కేంద్రాలలో మండల కేంద్రంలో పాదయాత్రలు నిర్వహించి ప్రజల వద్దకు వెళ్లడం జరిగింది అలాగే కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం గురించి అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులతో సమావేశాలు నిర్వహించి బ్లాక్ మండల డివిజన్ అధ్యక్షులకు దరఖాస్తులు కూడా సేకరణ కార్యక్రమం పూర్తి చేశామని తెలియజేస్తూ ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రాలలో మండల కేంద్రాలలో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను గుర్తించి వాళ్లకు పార్టీ పదవులలో, మరియు ప్రభుత్వ పదవులు వారికి సముచిత స్థానాలను కల్పించాలని గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అరాచక పాలనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు పెట్టి అనేక విధాలుగా ఇబ్బందులను పెట్టినప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టకుండా కాంగ్రెస్ పార్టీని కాపాడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులను గుర్తించాలని జూమ్ మీటింగ్ సమావేశంలో పిసిసి ఇంచార్జ్ శ్రీ మీనాక్షి నటరాజన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గార్లకు రాష్ట్ర పరిశీలికుడు పోత్నక్ ప్రమోద్ కుమార్ తెలియజేయడం. జరిగింది.

## ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం కు మండల విద్యాశాఖ అధికారి హెచ్చరిక. యాజమాన్యం వారు అధిక ఫీజులు వసూలు చేయవద్దు.

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, జూన్ 14:

మండలంలోని అన్ని ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల ప్రిన్సిపాల్స్ కు, యాజమాన్యం కు మండల విద్యాశాఖ అధికారి పలు సూచనలు చేశారు. ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యం వారు విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేయవద్దు ప్రభుత్వం వారు టెస్ట్ బుక్స్ లభించే షాపులు గుర్తించినది. వాటి అనుగుణమైన రేట్లు ప్రకారం పిల్లల తల్లిదండ్రులు టెస్ట్ బుక్స్ కొనుగోలు చేయవచ్చు పుస్తకాల రూపేనా అధికంగా ఫీజులు వసూలు చేయవద్దు, అడ్మిషన్ టైంలో ఏ తరగతి వారికి ఎంత ఫీజులు నోటీస్ బోర్డ్ లో ఉంచాలి. బస్సులు కండిషన్ గా ఉండాలి. లైసెన్స్ విధానంలో ఆర్. టి ఓ పర్మిషన్, ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండాలి. ఫైర్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ విజిట్ అధికారుల సమయంలో అందుబాటులో ఉంచాలి. అర్హత కలిగిన ఉపాధ్యాయులనుమాత్రమేబోధనలు ఉపయోగించాలి. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా లేని పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకొని బడును. విద్యార్థుల తల్లిదండ్రులు, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయించాలి. ప్రభుత్వం అనేక రకాల సౌకర్యాలు విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలు పాటించని



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మున్నూరు కాపు సంఘం సమావేశాన్ని విజయవంతం చేయండి - మున్నూరు కాపు మండల అధ్యక్షులు రామిడి కుమార్

జనసముద్రం రామకృష్ణాపూర్ జూన్ 14

రామకృష్ణాపూర్ పట్టణం క్యాతనపల్లి మున్సిపాలిటీ లో ఆదివారం ఎస్ ఆర్ కె స్కూల్ లో జరిగే ముఖ్య సమావేశాన్ని కుల సంఘం వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మందమర్రి మండల అధ్యక్షులు రామిడి కుమార్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఆదివారం జరిగే సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అదేవిధంగా కుల భవనం నిర్మాణం ఏర్పాటు గురించి చర్చించడం జరుగుతుందని,సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామిడి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# గంజాయి కేసులో ప్రధాన నిందితుడు వేముల జాన్ అతని అనుచరులు అరెస్ట్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.14)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

విశ్వాసనీయ సమాచారం మేరకు 12-06-2025 నాడు మల్కాజ్ గిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ అదేశాలు మేరకు మల్కాజ్గిరి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ఘట్కేసర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి కి సంబంధించి వివిధ ప్రాంతాలలో సోదాలు చేయడం జరిగింది మరియు రెండు (01) గంజాయి కేసు నమోదు చేయడమైనది. వాటి వివరాలు:
నేరం జరిగిన ప్రదేశం:చెంగిచెర్ల చెరువు సమీపంలో బహిరంగ ప్రదేశం,చెంగిచెర్ల,మేడిపల్లి,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా.అరెస్టు అయిన నిందితులు:ఏ1) వేముల జాన్ బనియన్ అండ్ జాన్ తండ్రి వేముల శివానంద రావు, వయస్సు (29) సంవత్సరాలు, గ్రామం ప్రస్తుత చిరునామాలు: పెంట్ హౌస్,కృపా కాంప్లెక్స్,నఫిల్‌గూడ,నేరేడ్‌మెట్,మేడ్చల్-మల్కాజ్‌గిర్ జిల్లా,గ్రామం పెర్మెంట్ చిరునామా:ప్లాట్ నెం. 52,ఐజి మార్ట్ కాలనీ,కాప్రా-మల్కాజ్‌పల్లి, చర్లపల్లి, జిల్లా,ఏ2) ఆథవ మోహన్ వెంకట్ తండ్రి అథవ నాగేశ్వర్ రావు,వయస్సు (29) సంవత్సరాలు, గ్రామం ఇంటి నెం.1-7-26/ఏ, కమలానగర్, ఈసీఐఎల్ పోస్ట్,కప్రా,మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఏ3) మనీష్ ఉధ్యాయ్ తండ్రి నిరంకర్ ఉపాధ్యాయ్,వయస్సు (26) సంవత్సరాలు, గ్రామం ప్లాట్ నెం. 64, ద్వారకా నగర్, ఫేజ్-2, గణేష్ మండపం దగ్గర, చెంగిచెర్ల, మల్కజ్‌పల్‌గిరి జిల్లా, మల్కజ్‌గిరి జిల్లా,ఏ4) జూపల్లి రవితేజ అండ్ జాక్ తండ్రిజూపల్లి అశోక్, వయస్సు (27) సంవత్సరాలు, గ్రామంఇంటినెం 42-29, గాయత్రి నగర్,మౌలాలి, మల్కాజిగిరి-500040,ఏ5) దాసరి విశాల్ తండ్రి దాసరి బాల్ రాజ్, వయస్సు (21)సంవత్సరాలు, గ్రామంప్లాట్ నెం. 78,సాయి దుర్గా నగర్,చెంగిచెర్ల, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్,మేడిపల్లి,మేడ్చల్ జిల్లా.స్వాధీనం చేసుకున్న వస్తువులు:1.(10.440) కేజీల డ్రై గంజాయి.2.(02) వెహికల్స్ ఐ.ఈ, 1. కార్ అండ్ 2. టూ వీలర్,3.(05) మొబైల్ ఫోన్లు.తదుపరి విచారణలో ఏ1 వేముల జాన్ బనియన్ ఏ జాన్ ఒడిస్సా రాష్ట్రం,కోరాపుట్ జిల్లా, సుంకి గ్రామం, ఏ6) జైన్ మామా ఏ మామా (అస్కాండెడ్) నుండి డ్రై గంజాయిని కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నాడు.కొనుగోలు చేసిన డ్రై



గంజాయిని రైలులో హైదరాబాద్‌కు సఫిల్‌గూడకు తీసుకెళ్లి,కారు ద్వారా డ్రై గంజాయి పంపిణీ చేసి మనీష్, విశాల్,మోహన్ వెంకట్ మరియు జూపల్లి రవితేజలకు అప్పగించారు.మనీష్, విశాల్ చెంగిచెర్ల ప్రాంతంలో డ్రై గంజాయిని విక్రయిస్తున్నారు, మోహన్ వెంకట్ ఏ జాయ్ సఫిల్‌గూడ ప్రాంతంలో మరియు జూపల్లి రవితేజ రాంపల్లి ప్రాంతంలో అమ్ముతున్నారు,వారు (15) గ్రాముల చిన్న ప్యాకెట్‌లను అమ్ముతున్నారు,ఒక్కొక్క ప్యాక్ రూ. 1000/-, ఒక్కొక్క వ్యక్తి డ్రై గంజాయి అమ్మకం నుండి లాభంలో 10% తీసుకుంటాడు.నిందితుడు ఏ1) వేముల జాన్ బనియన్ ఏ జాన్ ఒక సాధారణ నేరస్థుడు మరియు గతంలో కోర్ నెం నేరాలకు పాల్పడ్డాడు.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఘట్కేసర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ యొక్క 143/2018 మరియు కోర్ నెం.11/2022 మరియు (01) కేసు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ మరియు కుషైగూడ పోలీస్ స్టేషన్, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్, మహారాష్ట్ర రాష్ట్రం, వైజాగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దోపిడీ మరియు స్నాచింగ్ కేసులలో క్రిమినల్ కేసులు.తదుపరి విచారణలో ఏ2) మోహన్ వెంకట్ ఏ జాయ్ ఒప్పుకున్నారు, ఏ1) వేముల జాన్ బనియన్ ఏ జాన్, ఏ2) మోహన్ వెంకట్ ఏ జాయ్,వారు సఫిల్‌గూడ ప్రాంతంలో డ్రై గంజాయిని అమ్ముతున్నారని,వారు అప్పుడప్పుడు ఒడిశా రాష్ట్రానికి వెళ్లేవారని. నిందితుడు ఏ2) మోహన్ వెంకట్ ఏ జాయ్ ఒక సాధారణ నేరస్థుడు మరియు గతంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఘట్‌కేసర్ యొక్క కోర్ 21/2020 మరియు లాలాగూడ పోలీస్ స్టేషన్‌లోని 2019 (01) డ్రై గంజాయి కేసులో నేరాలకు పాల్పడ్డాడు. ఏ1) వేముల జాన్ బనియన్ ఏ జాన్, ఏ2) మోహన్ వెంకట్ ఏ జాయ్, ఇవి మహారాష్ట్ర రాష్ట్రంలో దోపిడీ కేసులు.తదుపరి విచారణలో ఏ3) మనీష్ ఉపాధ్యాయ్ తాను ఏ1) వేముల జాన్ బనియన్ ఏ జాన్ నుండి డ్రై గంజాయిని కొనుగోలు చేసినట్లు మరియు చెంగిచెర్ల ప్రాంతంలో డ్రై గంజాయిని అమ్ముతున్నట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు ఏ3) మనీష్ ఉపాధ్యాయ్ మరియు ఏ1) వేముల జాన్ బనియన్ ఏ జాన్,వారు సాధారణ నేరస్థులు మరియు గతంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఘట్కేసర్‌లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ యొక్క కోడ్ నెం నం. 11/2022 మరియు లాలాగూడ పోలీస్ స్టేషన్‌లోని (01) డ్రై గంజాయి కేసులో నేరాలకు పాల్పడ్డారు. తదుపరి విచారణలో ఏ4) జూపల్లి రవితేజ ఏ జాక్ తాను ఏ1) వేముల జాన్ బనియన్ ఏ జాన్ నుండి డ్రై గంజాయిని కొనుగోలు చేసినట్లు మరియు రాంపల్లి ప్రాంతంలో తన డ్రై గంజాయిని అమ్ముతున్నట్లు ఒప్పుకున్నాడు.తదుపరి విచారణలో ఏ5) దాసరి విశాల్ తాను డ్రై గంజాయిని కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నాడు, ఏ1) వేముల జాన్ బనియన్ ఏ జాన్ మరియు ఏ5) దాసరి విశాల్ చెంగిచెర్ల ప్రాంతంలో డ్రై గంజాయి అమ్ముతున్నాడు మరియు ఏ5) దాసరి విశాల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతున్నాడు మరియు ఏ1) వేముల జాన్ బనియన్ ఏ జాన్, ఏ5) దాసరి విశాల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఫోన్ పే ద్వారా డబ్బును బదిలీ చేశాడు మరియు ఏ5) దాసరి విశాల్ ఏ1) వేముల జాన్ బనియన్ ఏ జాన్ కు రిటర్న్ క్యాష్ ఇచ్చాడు.నూతన చట్టాల ప్రకారం ఇట్టి సోదలను మరియు జప్తు చేయునపుడు వీడియో రికార్డ్ నమోదు చేయడం జరిగినది.మరియు ముద్దాయిలు పై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి గౌరవ కోర్ట్ ద్వారా రిమాండ్ చేయడం జరిగింది.ఇట్టి దాడులలో 1. రవి సీఐ ఘట్కేసర్ స్టేషన్,2. నందిని ఎస్సై ఘట్కేసర్ స్టేషన్,3. సంగీత ఎస్సైఘట్కేసర్‌స్టేషన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఐసీ నర్సింహులు సతీమణి మృతి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు నిశ్చల్ నాగిరెడ్డి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 14:**
రాయచోటి టౌన్ 14వ వార్డుకు చెందిన ఎల్ఐసీ నర్సింహులు సతీమణి ఆకస్మిక మృతికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టిడిపి యువనేత నిశ్చల్ నాగిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆమె భౌతిక కాయానికి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ నర్సింహులు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.



# చమర్తి జగన్మోహన్ రాజును అభినందించిన టిడిపి నాయకులు



**జనసముద్రం న్యూస్ జూన్ 14:**
ఒంటిమిట్ట మండలంలో 5 కోట్ల రహదారుపనులకు శంకుస్థాపన ప్రారంభించిన రాజంపేట పార్లమెంట్ టి. డి.పి.అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు కుమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల. నరసింహారెడ్డి కి, మండల కార్యదర్శి బొబ్బిలి. రాయుడు కి, మండల నాయకులకు,కార్యకర్తలకుటిడిపినాయకులుఅభినందన లు తెలిపారు . అభినందనలు తెలిపిన వారిలోటి. డి. పి. మైనార్టీ సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, ఎస్. కరీముల్లా, ఎస్. సి.సెల్ సభ్యులు యం. పెద్ద సుబ్బయ్య, బి. గోవిందు, యం. వెంకటయ్య తదితరులు

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయం నందు నూతన ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్లకు అందజేసిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్

**జనసముద్రం న్యూస్ నరసరావుపేట (బ్యూరో) జూన్ 14.**
పల్నాడు జిల్లా కు నూతనంగా కేటాయించిన 15 ద్విచక్ర వాహనాలకు ఈరోజు పోలీసు కార్యాలయంలో ఆయా పోలీస్ స్టేషనులకు అందజేయడం జరిగింది.
14 అపాచీ బండ్లు, 1 బుల్లెట్ ద్వి చక్ర వాహనాలను పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్గనైజేషన్ ద్వారా పల్నాడు జిల్లాకు కేటాయించడం జరిగింది.
కేటాయించిన ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ రెగ్యులేషన్ విధులకు వాడటానికి పోలీస్ స్టేషన్ కు కేటాయించడం జరిగినట్లు ఎస్పీ తెలిపారు.

**వాటి వివరాలు**
నరసరావుపేట - 2 అపాచీ ద్విచక్ర వాహనాలు, 1 బుల్లెట్ ద్విచక్ర వాహనం,చిలకలూరిపేట - 2, వినుకొండ - 2, పిడుగురాళ్ల - 2 ,సత్తెనపల్లి - 2, మాచర్ల - 2,గురజాల - 1 ,దాచేపల్లి. - 1



# మా గోడు ఎవరూ పట్టించుకోవడం లేదు : మాచర్ల ఎస్సీ కాలనీ మహిళలు



**జనసముద్రంన్యూస్, జూన్ 14, మాచర్ల**
మాచర్ల పట్టణంలోని శెరీన్ కాలనీలో భాగమైన ఎస్సీ కాలనీలో గత 11 సంవత్సరాల నుండి రోడ్లు, సైడు కాలవలు లేక నానా అవస్థలు పడుతున్న కాలనీవాసులు.. మాగోడు ఎవరు పట్టించుకోరు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న ఎస్సీ కాలనీ మహిళలు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే రోడ్లు వేయటంలో జాప్యం చేశారు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్లు, వచ్చినా మా బాధలు చూస్తున్నారు కానీ రోడ్లు సైడు కాలవలు వేసి మా సమస్యలు తీర్చలేక పోతున్నారు నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పడింది ఈసారైనా జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారి ఆధ్వర్యంలో రోడ్లు వేస్తారులే అని ఆశపడే తరుణంలో ఇక్కడ శాంక్షన్ అయిన రోడ్లు తీసుకువెళ్లి వేరే చోట వేయటం బాధాకరంగా ఉంది అంటూ కాలనీవాసులు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అయ్యా బ్రహ్మానంద రెడ్డి గారు ఒకసారి మా వార్డుకు రండి మా బజారులు చూడండి మా దుస్థితి తెలుసుకోండి దయచేసి దుర్భర జీవితం జీవిస్తున్న మా కాలనీలో రోడ్లు సైడు కాలవలు వేసి మమ్ములను ఆదుకుంటారని మీ రాక కోసం కాలనీవాసులు ఎదురు చూస్తున్నారని గమనించగలరు అంటూ కాలనీవాసులు, మహిళలు వారి మనోభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.
శాంక్షన్ అయిన ఈ రోడ్లు వేరేచోట వేయటం ఎంతవరకు సబబు

# జంట హత్య కేసుల్లో పిన్నెల్లి సోదరులకు మధ్యంతర ఉత్తర్వులు నిరాకరించిన ఏపీ హైకోర్టు

**జనసముద్రంన్యూస్, జూన్ 14, వెల్దుర్తి మండలం:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో ఇటీవల జరిగిన టీడీపీ నేతల జంట హత్య కేసులో ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి సోదరులు ఏపీ హైకోర్టు లో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషనర్ల తరుపున న్యాయవాది ఆధిపత్య పోరు కారణంగా హత్యలు జరిగాయని వాదనలువినిపించారు.అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరారు. పిటిషనర్ల ప్రోద్భలంతోనే హత్యలు జరిగాయని పోలీసుల తరఫు న్యాయవాది వాదించారు. దీంతో



హైకోర్టుమధ్యంతరఉత్తర్వులుఇవ్వటానికి నిరాకరించింది.

# పాడేరు తాసిల్దార్ వారు నోటీసులు జారీ చేయనందునే మా పట్టాలో ఉన్న ఆస్తి నష్టం వాటిల్లుతుంది తాసిల్దారు వారే బాధ్యత వహించవలసి ఉంటుంది సంబంధిత కుటుంబం ఆవేదన వ్యక్తం

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్,తేది జూన్ 14**
అల్లూరి సీతారామరాజు పాడేరు మండలం వంట్లమామిడి పంచాయితీ వంట్లమామిడి గ్రామంలో మాకు పట్టా భూమి ఉన్నరోజురోజు మాకు కష్టాలే పట్టాదారులు దేగల అప్పారావు దేగల చిన్న తల్లి కుమార్తె జ్యోతి చెప్పుకొస్తూ గత పూర్వం నుండి తాతలు తండ్రుల నుండి ఉన్న ఆస్తిని మాకు పట్టా ఉన్నప్పటికీ మాకు హక్కు లేకుండా పాడేరు ఎమ్మార్వో వారి నుండి మా పట్టా భూముల్లో ఉన్న ఆస్తులన్నీ నష్టం వాటిల్లుతుంది వివరాల్లోకి వెళితే మాపట్టా భూమి విషయంపై జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదులు పెట్టి ఉన్నప్పటికీ మాకు ఎటువంటి నోటీసులు కానీ పక్క సరిహద్దు గల వారికి నోటీసులు కానీ ఇవ్వకుండా సోమవారం నాడు సర్వే అధికారులు రెవెన్యూ అధికారులు పంచాయితీ సెక్రెటరీ విఆర్ఓ సమక్షంలో బలవంతంగా సర్వే నెంబర్ 28-2- 1-72 విస్తీర్ణం గల స్థలంలో ప్రవేశించి కొలతలు ప్రారంభించారు మేము ఎంత కాలు వేలు ప్రాధాయపడిన మా మాటలు పట్టించుకోకుండా కొలతలు కొలిచారు గ్రామకంఠ





స్థలం ప్రభుత్వ బిల్లింగ్ ఉన్నవి అవి ఏ సర్వే నెంబర్ లో ఉన్నవి అని అడిగిన దానికి సమాధానం చెప్పకుండా మా పట్టాలో ఉన్న స్థలాన్ని బలవంతంగా కొలవడం బట్టి మాకు కష్టాలు ఎదురయ్యాయి గ్రామకంఠం స్థలం మాకు పట్టాకు ఎదురుగా మధ్యలో సిసి రోడ్డు ఉంటుంది సీసీ రోడ్డు పక్కన మా పట్టాభూమి కానీ ప్రభుత్వ బిల్డింగులు ఉన్నవిగుర్తించకుండా మా భూమినే గ్రామకంఠంగా ఎలా మారుస్తారు కొలతలు కొలవడానికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఎలా గుర్తిస్తారు ఇదే విషయంపై మా పట్టా భూమున్నప్పటికీ మాకే పోలీసు వారికి ఫిర్యాదు కొంతమంది వ్యక్తులు ఇచ్చారు ఇదే విషయంపై పట్టాలు పట్టుకొని పోలీసు వారి దగ్గరికి వెళ్లే టైములో మా ఆస్తి అనగా చింత చెట్లు నరికేశారు ఇది ఇలా ఉంటే రోజురోజుకు మా స్థలంలో ఇల్లులు కడుతూనే ఉన్నారు దీనికి కారణం పాడేరు తాసిల్దారు వారు మా బాధలు కోసం అధికారుల దగ్గరి కలవడానికి వెళుతుంటే మేము లేని టైములో మా పట్టా భూమిలో వారికి ఇష్టం వచ్చినట్లు ఇల్లులు కడుతున్నారు చెట్లు నరుకుతున్నారు మా ఆస్తిల నష్టం జరగడానికి కారణం నోటీసులు ఇవ్వనందునే ఇలా జరుగుతుంది పాడేరు తాసిల్దారు వారు మా ఆస్తి నష్టానికి బాధ్యత వహించవలసి ఉంటుంది తక్షణమే జిల్లా కలెక్టర్ వారు చెట్లు నరికిన వారికి మా పట్టా స్థలములు ఇల్లు కడుతున్న వారికి చట్టపరమైన చర్యలు చేపట్టాలని మా ఆవేదన

# స్థానిక రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్.14.**
రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములి
చంద్రయ్య డ్రైన్ పరివాహక పంట పొలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే....స్థానిక రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము..
నియోజకవర్గంలోరైతాంగ సమస్యల పరిష్కారంపై... ప్రణాళిక బద్ధ చర్యలు రైతులకు పెద్దపీట వేస్తూ.. అనేక పథకాలు, రాయితీలను అందిస్తూ.. లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తూ.. వారి అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం కంకిపాడు రోడ్డులో గల చంద్రయ్య డ్రైన్ పరివాహక పంట పొలాల్లో ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా పేద ఎరుకపాడు, బేతవోలు, పరివాహక రైతులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.పలు అంశాలపై రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము, వారికి ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
చంద్రయ్య డ్రైన్ కట్ట పటిష్టంగా లేకపోవడంతో వరదలు వచ్చిన ప్రతిసారి గండ్లు పడి పంటలు మునుగుతున్నాయని రైతులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. చంద్రయ్య డ్రైన్ పరివాహక



రైతుల సమస్యలపై తనకు అవగాహన ఉందని.... కట్టపటిష్టానికి ఇప్పటికే 10 లక్షలతో అంచనాలు రూపొందించామనిత్వరలోఆపనులుమొదలవుతాయ ని రైతులతో ఎమ్మెల్యే రాము అన్నారు.
అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతాంగ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని ఎన్నికల ముందు వారి సమస్యలను ప్రత్యక్షంగా చూశానన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఇప్పటికేఆ దిశగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రణాళిక బద్ధ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి విజయవంతంగా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు.
రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని



ఎమ్మెల్యే రాము అన్నారు.గత వైకాపా ప్రభుత్వం రైతులసంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుబ్బారావు, కూటమి నాయకులు దారపు రెడ్డి మనీశ్వరరావు,దారపురెడ్డి శేషు, గూడపాటి రాజు,కడవకల్లు ఆంజనేయులు, మండపాక గంగయ్య, అనంతదాసు సుబ్రహ్మణ్యం, రాజనాల సురేష్, వాసుపల్లి ఉమ శంకర్,కటికల కళ్యాణ్, చిన్నబాబు ,ఆదం, మోహన్, కమల బాబ, బేతవోలు, ఎరుకపాడు, సి పూడి గ్రామాల రైతులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

# మాచర్ల పట్టణం లో డ్రైనేజీ సమస్య పరిష్కారం చేసిన అధికారులు, టీడీపీ శ్రేణులు





**జనసముద్రంన్యూస్, జూన్ 14, మాచర్ల**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు, 5, 7, వార్డులలో మరియు పిడబ్ల్యూడీ కాలనీలోని క్యాంటీన్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ, సమస్యను మాచర్ల మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ ఆదేశాల మేరకు, కమిషనర్ వేణుబాబు పరిష్కరించారు.
ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ నాగూర్, కౌన్సిలర్లు రాముగాని శంకర్, కలివేలకిషోర్,దస్తగిరి, చందు గౌడ్ పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఘన సన్మానం

**జనసముద్రం దేవరకొండ. జూన్ 14**
అదేవిధంగా, డిపోలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లల విద్యావిజయాలనుకూడాఈ సందర్భంగా ప్రశంసించారు.
ఆర్టీసీ డ్రైవర్ ఎం. శంకర్ నాయక్ కుమార్తె ఎం. నందు జేఈఈ మెయిన్స్‌లో 1956వ ర్యాంకు సాధించినందుకు, అలాగే బురానుద్దీన్ కుమారుడైన మహమ్మద్ ఫర్హాన్ 10వ తరగతిలో మండలంలోనే మొదటి ర్యాంకు సాధించినందుకు డిపో యాజమాన్యం ఘనంగా సత్కరించింది.డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం. నందు, మహమ్మద్ ఫర్హాన్‌లను ప్రత్యేకంగా అభినందించి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులందరూ పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## రక్తవర్గీకరణ కనుగొన్న కార్ల్ లాండ్ స్టీనర్ కు ఘన నివాళి అర్పించిన హెల్పింగ్ మైండ్స్ బృందం

- రక్తదాన శిబిరం లో యువకులు,ఎంమహిళలు స్వచ్ఛందంగా రక్తదానం
- వరుస రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపిన హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్.




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 14:**
మదనపల్లి లో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాననికి యువకులు మహిళలు ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయం అని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు.
ప్రపంచ రక్తదాతల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వరుస రక్తదాన శిబిరాల్లో నేడు మదనపల్లి బెంగళూరు బస్టాండ్ నందు రక్తదాన శిబిరం మరియు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమం నిర్వహించారు.
కార్ల్ లాండ్ స్టీనర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ కార్ల్ లాండ్ స్టీనర్ జయంతి ని ప్రపంచరక్తదాతలదినోత్సవం గా జరుపుకుంటారని. ప్రతి ఒక్కరు బ్లడ్ గ్రూప్ తెలుసుకోవాలని రక్తదానానికి ముందుకు రావాలని 12 ఏళ్ల కాలంలో వేలాది మంది మందిని రక్త దాతలుగా తయారుచేసి తమ సంస్థ రక్తదానంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఇకపై కూడా మరిన్ని రక్తదాన శిబిరాలు రక్తదాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువకుల్లో స్ఫూర్తి నింపేలా తమ సంస్థ సేవలు కొనసాగితాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏ. ఆర్ మొబైల్స్ గౌస్ ఆజం,మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ బాలచంద్ర నాయుడు, సిబ్బంది కృష్ణ ,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు బాచి,కమ్మల ఆనంద్,కిరణ్,గణేష్,అశ్విని,సాంబ తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం పోస్టర్ ను ఆవిష్కరించిన పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్

**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూలై 14:**
స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన పోస్టర్ ను పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆవిష్కరించారు. రక్త కొరత తో అనేక మంది తలసేమియా చిన్నారులు, రోగులు, గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారు అని వారి కోసం ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యం లో అనేక రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయడం



హర్షణీయం అన్నారు.
మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్, మండల కాంగ్రెస్ సహకారం తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భట్టి విక్రమార్క అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జనప్రియ కుమార్, మరీదు శ్రీను, నంబూరి నరసింహారావు, జెట్టం పుల్లయ్య, ఇరుగు నవీన్, తగరంరమేష్, తమ్మారపు మదన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘట్ కేసర్ మండల వర్కింగ్ జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక





- నూతన అధ్యక్షులుగా కొమ్మిడి శివకృష్ణారెడ్డి
- ప్రధాన కార్యదర్శి చిన్నపాక సంజయ్ కుమార్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.14)జనసముద్రం న్యూస్:**
ఘట్ కేసర్ మండలంలో వివిధ ఛానల్లో పత్రికల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఘట్ కేసర్ మండల వర్కింగ్ జర్నలిస్టుల నూతన కమిటీ అధ్యక్షులుగా కొమ్మిడి శివకృష్ణారెడ్డిని కమిటీ సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
ప్రధానకార్యదర్శిగాచిన్నపాకసంజయ్‌కుమార్,ఉపాధ్యక్షులు తాలుక రాములు,గుమ్మడి రాము,కోశాధికారి బత్తుల ప్రభాకర్,ఆర్గనైజర్స్ దర్శనం కృష్ణ,విజయ్ కుమార్,వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగానూతనఅధ్యక్షులు కొమ్మిడి శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముందుగా తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.నూతన కమిటీ యొక్క ఉద్దేశం ఏమిటంటే ఘట్కేసర్ వర్కింగ్ జర్నలిస్టులు కాకుండా ఇతర దూర ప్రాంతాల నుండి వచ్చి మేము ఘట్కేసర్ వర్కింగ్ జర్నలిస్టులమని చెప్పుకుంటూ అటు అధికారులను ఇటు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మా దృష్టికి రావడం జరిగింది.
అందుకనే మేము నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు.
ఇకమీదట ఘట్కేసర్ వర్కింగ్ జర్నలిస్టులు కాకుండా వేరే ప్రాంతాల నుండి వచ్చి ఘట్కేసర్ మండల పరిధిలో ఎవరిని ఇబ్బందులకు గురిచేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.నిజం తప్పిన వ్యవస్థ పై మడమ తిప్పకుండా ప్రజలకు, ప్రభుత్వపాలకులకు వారధిగా ఉంటూ ముందుకు తీసుకువెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ మండల వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.




## ప్రసాద్ కుమార్ గారి స్మరణ సభలో ఎమ్మెల్యే బాలు నాయక్ నివాళి"

**జనసముద్రం న్యూస్ ,దేవరకొండ, జూన్ 14:**
దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలూ నాయక్ గారి మామగారు శ్రీ ప్రసాద్ కుమార్ గారి సంస్మరణ సభలో పాల్గొని, ఆయనకు స్మరణాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్, వంగూరి వెంకటేశ్వర్లు, సయ్యద్ మొయిన్ పాషా, కేతావత్ జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ



**జనసముద్రంన్యూస్, జూన్ 14, నరసరావుపేట , పల్నాడు జిల్లా**
నరసరావుపేట పట్టణంలోని 29, 30 వార్డుల్లో పేద ప్రజలకి అర్హులైన వారందరికీ పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలము, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంటి స్థలం ఇవ్వాలని, అదేవిధంగా ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని కోరుతూ సచివాలయ అడ్మిన్ కి సిపిఐ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా అర్జీలన్నీ ఆన్లైన్ చేయాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసారాంబాబు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, శాలిని, శివ పార్వతి, షకీలా తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం




- తిరుపతి నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు లారీని ఢీకొనడంతోముగ్గురు అక్కడికక్కడే మృతి చందగా మరో3 మంది ఆసుపత్రిలో మృతి చెందారు
-16 మంది ప్రయాణికులు గాయపడగా వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.
- ఓ తల్లి ఐదేళ్లు చిన్నారి మృతి చెందిన ఘటన బాధాకరం
- హొస్కోట గొట్టిపురా గేట్ దగ్గర ఘటన.
- మరణించిన వారిలో 6గురు చిత్తూర్ జిల్లా వాసులు కావడం చాలా బాధాకరం.

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 14:**
ఏపీ 03 జెడ్ 0190 నంబర్ గల ఆంధ్రా ట్రాన్స్‌పోర్ట్ బస్సు తిరుపతి నుంచి బెంగళూరుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కోలార్ హొసూకోట్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ఎదురుగా వస్తున్న లారీలను ఢీకొన బస్సు. ఉదయం 3 గంటల సమయం లో ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నించిన బస్సు లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఢీకొన్న ధాటికి బస్సు ముందు భాగం, ఒకవైపు పూర్తిగా ధ్వంసమయ్యాయి. గాయపడిన వారు హొస్కోటి లోని సిలికాన్ సిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.
హొసకోట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన. బెంగళూరు రూరల్ జిల్లా, హొసకోట్ తాలూకాలోని గొట్టిపురా గ్రామం.

## దేవరకొండ డిపోలో ప్రగతి చక్ర అవార్డుల ప్రదానం

**జనసముద్రం దేవరకొండ. జూన్ 14**
టీఎస్ఆర్టీసీ దేవరకొండ డిపోలో శుక్రవారం ఘనంగా ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. డిపోలో ఉత్తమ సేవలందించిన పలువురు ఉద్యోగులను డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ఈ సందర్భంగా సత్కరించారు. ఉత్తమ కండక్టర్లు, ఉత్తమ డ్రైవర్లు, ఉత్తమ టిమ్ డ్రైవర్లు, ఉత్తమ మెకానిక్స్, ఉత్తమ శ్రమిక్ లకు ప్రగతి చక్ర అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్



పడాల సైదులు, ఎం ఎఫ్ తోటి ఉద్యోగులు పాల్గొన్నారు.

## కందేనెల్లి గ్రామంలో చోరీ

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్ 14)**
కందేనెల్లి గ్రామానికి చెందిన జంగం ప్రభులింగం ఇంట్లో 12-06-2025 తేదీ నాడు రాత్రి ఇంటికి తాళం వేసి ఉన్నది.అది గమనించిన దొంగలు సుమారు 93,000 రూపాయల విలువ గల నగలు దొంగిలించారు. సంఘటన స్థలంలో ఆధారాల కోసం డాగ్ స్క్వాడ్ మరియు క్లూస్ టీమ్ సహాయం తో ముమ్మర గాలింపు చేసి దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు పెద్దెముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తేలిపారు.




## ఘనంగా ఈదమ్మ పండుగ

## రేపు ఈదమ్మ పండుగ కళ్యాణానికి అధిక సంఖ్యలో పాల్గొనండి




**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
భువనగిరి పట్టణం లొ రేపు జరగ బోయే ఈదమ్మ పండుగ సందర్భంగా ఈ రోజు వివిధ కుల నుండి ఒడిబియ్యం జోగు గొప్ప తీసుకెళ్లడం జరిగింది జరిగింది ఈ సందర్భంగా రజక సుదారులు వారి ఇంటికి వెళ్లి ఒడి బియ్యం సేకరించి రేపు జరిగే కళ్యాణం లొ అమ్మ వారికి సమర్పిస్తారు ఈ కార్యక్రమం లొ రఘు బాబు. శ్రీశైలం. బలరాం.హిరకర్ శ్రీను.రత్నపురం పద్మ. తాంగేళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్. మాయ దశరథ్.పోతంశెట్టి మంజుల.నీలం నర్సింహా, బాలు తదితరులు పాల్గున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram